KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 228 మంగళవారం 18 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



## పోలీసు వాహనాల్లోనే

# గంజాయి

ఇదేనా కూటమి పాలన?


వైయస్ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్

పోలీసుల వాహనంలో గంజాయి, మద్యం దొరకటంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



**తాడేపల్లి:**

పోలీసుల వాహనంలో గంజాయి, మద్యం దొరకటంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం, పాలన ఏ స్థాయిలో కుప్పకూలిందో ఈ ఘటనే నిదర్శనం అంటూ ఫైరయ్యారు. చంద్రబాబూ... - మిగతా3లో




## పంద్రాగస్టు వేళ భారీ ఐఎస్ఐ నెట్‌వర్క్‌ను తుడిచిపెట్టాం

- 200 మందికి పైగా ఆపరేటివ్‌లను అరెస్ట్ చేశాం
- అమిత్ షా కీలక ప్రకటన
- దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- ఐఎస్ఐ మద్దతు గల షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసినట్లు ప్రకటన
- తద్వారా విధ్వంసర దాడుల ప్రణాళికలను భగ్నం చేసినట్లు వెల్లడి

# ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి

- డీఎస్సీపై చర్చించండి
- వైసీపీకి సీఎం చంద్రబాబు సవాల్
- శాసనసభలో మెగా డీఎస్సీ నియామకాలపై సీఎం చంద్రబాబు ప్రసంగం
- గత పాలకులు 5 ఏళ్ల పాటు ఒక్క టీచర్ నియామకాన్ని కూడా చేపట్టలేదు
- మేం అధికారంలోకి వస్తూనే తొలి సంతకం చేసి మెగా డీఎస్సీతో 15,941 ఉద్యోగాలను భర్తీ చేశాం.



**అమరావతి**

మెగా డీఎస్సీ నియామకాల్లో ఎక్కడా డీవియేషన్ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ పారదర్శకంగా ఆన్ లైన్‌లోనే ఉంచామన్నారు. వైసీపీ నేతలు హిట్ అండ్ రన్ చర్యలతో దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. డీఎస్సీ నియామకాల అంశంపై శాసనసభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని మేం విశ్వసించాం. దానికి అనుగుణంగానే చర్యలు తీసుకున్నాం. ఐటీని - మిగతా3లో



## బీజేపీ నూతన జాతీయ కార్యవర్గం

- పురందేశ్వరికి ఉపాధ్యక్ష పదవి
- ప్రధాన కార్యదర్శులుగా 8 మంది
- బీజేపీ జాతీయ నూతన కార్యవర్గం ప్రకటించిన నితిన్ నబీన్
- 13 మందికి బీజేపీ ఉపాధ్యక్ష పదవులు
- 8 మందికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవులు



## త్వరలోనే ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీలో భారత్ స్వయం సమృద్ధి

- అశ్విని వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు
- కీలక ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్లలో స్వయం సమృద్ధి సాధిస్తున్న భారత్
- ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్స్ చైనాకు ఎగుమతి చేస్తున్న భారత పరిశ్రమలు
- ఎన్‌క్లోజర్లు, ఆప్టికల్ ట్రాన్స్‌సీవర్స్, ఆనోడ్ మెటీరియల్స్‌లోనూ ఆత్మనిర్భరత

# రాష్ట్రంలో మారిన యూడీఏల ముఖచిత్రం




- కొత్తగా 3 పట్టణాభివృద్ధి సంస్థలు ఏర్పాటు
- ఏపీలో జిల్లాల పునర్వ్యవస్థీకరణకు అనుగుణంగా యూడీఏల పరిధుల ప్రక్షాళన
- పరిపాలనా సౌలభ్యం కోసం నంద్యాల, మార్కాపురం, భీమవరం కేంద్రాలుగా మూడు కొత్త పట్టణాభివృద్ధి సంస్థల ఏర్పాటు
- ఉత్తర్వులు జారీ చేసిన పురపాలకశాఖ

**అమరావతి**

రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత పట్టణాభివృద్ధి సంస్థల పరిధులపై నెలకొన్న గందరగోళానికి ప్రభుత్వం చెక్ పెట్టింది. కొత్త జిల్లాల సరిహద్దులకు అనుగుణంగా యూడీఏల పరిధులను హేతుబద్ధీకరిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ ఇవాళ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా యంత్రాంగంతో యూడీఏ అధికారులకు మెరుగైన సమన్వయం సాధించడం, పరిధిపై స్పష్టత తీసుకురావడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా మార్కాపురం, భీమవరం, నంద్యాల కేంద్రాలుగా మూడు నూతన పట్టణాభివృద్ధి సంస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొత్తం 11 యూడీఏల పరిధుల్లో సర్కార్ మార్పులు చేసింది. తిరుపతి, విశాఖ మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ), పుట్టపర్తి, నెల్లూరు, ఒంగోలు, ఏలూరు, కర్నూలు, కాకినాడ, మచిలీపట్నం, కడప, బాపట్ల పట్టణాభివృద్ధి సంస్థల పరిధులను కొత్త జిల్లాలకు అనుగుణంగా సవరించారు.

ఇక పరిపాలనా సౌలభ్యం కోసం మరో మూడు యూడీఏల పేర్లను ప్రభుత్వం మార్చింది. చిత్తూరు పట్టణాభివృద్ధి సంస్థ పేరును చిత్తూరు, పలమనేరు, కుప్పం పట్టణాభివృద్ధి సంస్థ (సీపీకేయూడీఏ)గా, పలమనేరు, కుప్పం, మదనపల్లె యూడీఏను (అన్నమయ్య పట్టణాభివృద్ధి సంస్థ)గా మార్పు చేశారు. అనంతపురం, హిందూపురం యూడీఏను - మిగతా3లో



## అచ్చెన్న VS బొత్స

- మండలిలో మాటల యుద్ధం
- మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ మండలిలో వైఎస్సార్సీపీ ఆందోళనతో
- తొలిరోజు కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం
- బొత్సపై మంత్రి అచ్చెన్న వ్యాఖ్యలతో మండలిలో దుమారం

**అమరావతి**

మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వైఎస్సార్సీపీ చేసిన ఆందోళనతో శాసనమండలి కార్యకలాపాలకు తొలిరోజు తీవ్ర అంతరాయం కలిగింది. వైఎస్సార్సీపీ నినాదాలతో హోరెత్తించడంతో గందరగోళం - మిగతా3లో



## అణు ప్రమాదంలో న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం కోర్టులను నిరోధిస్తుందా?

- ఈ చట్టం కింద ఏర్పాటు చేసే నియంత్రణ మండలిలో సభ్యులను నియమించే ప్రక్రియలో ఎలాంటి ప్రయోజనాల సంఘర్షణ లేదనే విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆదేశం



## 2014 నుంచి నిర్వహించిన పరీక్షలన్నీ రద్దు

- ఝార్ఖండ్ సర్కార్ సంచలన నిర్ణయం
- 2014 నుంచి జరిగిన అన్ని పరీక్షలపై సమగ్ర విచారణకు ఆదేశం
- అన్ని పరీక్షలు, ప్రకటించిన ఫలితాలు, ఎంపిక చేసిన అభ్యర్థుల లిస్టు సహా ఆ సంస్థకు సంబంధించిన ప్రతిదానినీ రద్దు
- కేంద్ర ప్రభుత్వం ఎంఎండీఆర్ చట్టానికి చేసిన సవరణలపై చర్చించడానికి త్వరలో సమావేశమవుతాం.

# బద్వేలు రూరల్ నియోజకవర్గంగా పోరుమామిళ్ల

**వచ్చే ఎన్నికల నాటికి బద్వేలు అసెంబ్లీ జనరల్ కానుందా ?**

**గత 25 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వ్ ఉన్న బద్వేలు**

**పార్లమెంట్ కేంద్రంగా ప్రొద్దుటూరు**




**బద్వేలు** ఇప్పటివరకు ఏడు మండలాలతో కలిసి ఉన్న బద్వేలు నియోజవర్గం పునర్ విభజన తో ప్రత్యేకంగా బద్వేలు రూరల్ పేరుతో పోరుమామిళ్ల కేంద్రంగా మరో నియోజకవర్గం ఏర్పాటు అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. బద్వేల్ నియోజకవర్గం లో బద్వేలు పోరుమామిళ్ల కలసపాడు అట్లూరు బి కోడూరు కాశినాయన గోపవరం మండలాలు ఉన్నాయి. ఇప్పుడు పోరుమామిళ్ల కేంద్రంగా బద్వేల్ ఏర్పాటు కానున్నట్లు సమాచారం. రాజకీయ విశ్లేషకులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో ప్రస్తుతం 10 అసెంబ్లీ నియోజకవర్గాలు కడప రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇప్పుడు అసెంబ్లీ స్థానాల సంఖ్య 15 కు పెరగవచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అందులో పోరుమామిళ్ల ఎర్రగుంట్ల లక్కిరెడ్డిపల్లె కడప గ్రామీణ నియోజకవర్గంతో పాటు మరో నియోజకవర్గం ఏర్పాటు అయ్యే అవకాశం ఉంది. బద్వేలు రూరల్ నియోజకవర్గ పోరుమామిళ్ల కేంద్రంగా ఏర్పాటు అయ్యే పోరుమామిళ్ల మండలం బి కోడూరు కాశి నాయన కలసపాడు మండలాలతోపాటు మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారి మఠం మండలం కూడా కలిసే అవకాశం ఉంది. ఇక బద్వేలు నియోజకవర్గం లో బద్వేలు గోపవరం అట్లూరు మండలాలు ఉండనున్నాయి. నియోజకవర్గ విభజనపై ఆశావాహులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత 25 సంవత్సరాలుగా బద్వేల్ అసెంబ్లీ రిజర్వు స్థానంగా ఉంది విభజన జరిగితే బద్వేల్ అసెంబ్లీ జనరల్ అవుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు పార్లమెంట్ కేంద్రంగా ప్రొద్దుటూరు పార్లమెంటు అసెంబ్లీ స్థానాలు పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కడప జిల్లాలోని రాజకీయ ఉత్సాహవంతుల్లో ఎక్కడలేని విధంగా పరుగులు పెట్టిస్తుంది. ప్రస్తుతం కడప జిల్లాలో పులివెందుల జమ్మలమడుగు బద్వేలు కడప ప్రొద్దుటూరు మైదుకూరు కమలాపురం ఉన్నాయి. తాజా నిర్ణయం ప్రకారం రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లు పెంపు దమాషా ప్రకారం చూస్తే రెండు నుంచి మూడు అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉంది తాజా నిర్ణయం ప్రకారం ఎర్రగుంట్ల కడప గ్రామీణ పోరుమామిళ్ల కొత్త నియోజకవర్గాలు రానున్నాయి. 1.50 లక్షలు ఓట్లు ఉండేలా కొత్త నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది. దీంతో కడప కడప గ్రామీణ నియోజకవర్గాలు ఏర్పాటు అవకాశాలు ఉన్నాయి. అవసరమైతే సిద్ధవటం మండలాన్ని కడప గ్రామీణ నియోజకవర్గంలో కలిపే అవకాశం ఉంది. ప్రతిపాదిత, ఎర్రగుంట్ల నియోజకవర్గం కింద ఎర్రగుంట్ల ముదునూరు వీరుపు నాయుడు పల్లె తొండూరు కొండాపురం సింహాద్రిపురం మండలాలను చేర్చే అవకాశం ఉంది. మూడోది ఏర్పాటు చేస్తే బద్వేలు మైదుకూరు పొద్దుటూరు నుంచి అవకాశం ఉంది పోరుమామిళ్ల పొద్దుటూరు గ్రామీణ నియోజకవర్గాలు ఏర్పాటు అయ్యే అవకాశాలు లేకపోలేదు. రాష్ట్రంలో పెరిగే పార్లమెంట్ స్థానాలను పరిగణలోకి తీసుకుంటే కడప జిల్లా నుంచి ఒక నియోజకవర్గానికి అవకాశం ఉంది. పట్టణ ప్రాథమిక జనాభా ఓట్ల సంఖ్యను బట్టి ప్రొద్దుటూరు పార్లమెంటు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే జిల్లాలో కడప కింద కడప రాజంపేట ప్రతిపాదిత కడప గ్రామీణ కమలాపురం బద్వేలు నియోజకవర్గాలు వచ్చే వీలు ఉంది. ప్రొద్దుటూరు పార్లమెంట్ పరిధిలోకి పులివెందుల ప్రతిపాదిత ఎర్రగుంట్ల మైదుకూరు జమ్మలమడుగు పొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గాలు వచ్చే అవకాశం ఉంది. విభజన జరిగితే పెరిగే స్థానాల్లో తమ అదృష్టం ఎలా ఉందో చూసుకోవచ్చు అనిప్రధాన పార్టీలకు చెందిన వారు ఎంతో ఆశపడుతున్నారు.

## గిరిజన పీహెచ్‌సీని సందర్శించిన ఐటీడీఏ ప్రోగ్రాం అధికారి

**కొత్తపల్లి, :** ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పి.వి.ఎస్. నాయుడు ఆదేశాల మేరకు ఐటీడీఏ ప్రోగ్రాం అధికారి బి. పరమేశ్వర్ కొత్తపల్లి, గోకవరం గిరిజన పీహెచ్‌సీతో పాటు యెర్రమటం చెంచు గూడెం, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వైద్య సేవలను సమీక్షించారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీ పనితీరు, ఓపీ సేవలు, తల్లి?బిడ్డ ఆరోగ్యం, గర్భిణీలకు అందుతున్న సేవలు, టీకాలు, జ్వరాలు, అంటువ్యాధులు, ప్రయోగశాల పరీక్షలు, రక్తపోటు, మధుమేహం, మందుల లభ్యత తదితర అంశాలకు సంబంధించిన రికార్డులు, నివేదికలను పరిశీలించారు.చెంచు గూడేల్లో ఉచిత వైద్య శిబిరాలుకొత్తపల్లి, శివపురం, యెర్రమటం చెంచు గూడేల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. యెర్రమటం చెంచు గూడెంలో జరిగిన వైద్య శిబిరానికి 55 మంది, కొత్తపల్లి గూడెంలో 60 మంది హాజరయ్యారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, రక్తపోటు, మధుమేహం, జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి పూర్తి రక్త పరీక్షలు, మలేరియా, టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కాలానుగుణ వ్యాధుల నివారణ, పరిశుభ్రత, పోషకాహారం, సకాలంలో వైద్య సేవలు పొందడంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ద్వీపా నాగవేణి, గులాబ్జా, డాక్టర్ హకీమ్ రషీద్, డాక్టర్ సుష్మా సాయి, ప్రజారోగ్య విస్తరణ వైద్యాధికారి రాఘవేంద్ర, ల్యాబ్ టెక్నీషియన్ శివ, ఏఎన్‌ఎంలు నిర్మల జయమణి, శాంతమ్మ, ఆశా కార్యకర్తలు, మెయిల్ హెల్త్ అసిస్టెంట్ శ్రీరామ్ నాయక్ పాల్గొన్నారు.డాక్టర్ హకీమ్ రషీద్ మాట్లాడుతూ యెర్రమటం, జనాల గూడెం ప్రాంతాల్లోని గర్భిణీలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ అవసరమైన పరీక్షలు, చికిత్స, తదుపరి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఐటీడీఏ ప్రోగ్రాం అధికారి శ్రీ బి. పరమేశ్వర్ వైద్య సిబ్బంది సేవలను అభినందించారు. గిరిజన పీహెచ్‌సీలో ప్రైవేట్ ఆసుపత్రులకు సమానంగా నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. రికార్డుల నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ, తదుపరి చికిత్సపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు.

## 85% సబ్సిడీతో గొర్రెలకు, మేకలకు పశు భీమా

## :-పి.భాస్కర్ (పశువైద్యాధికారి)

**పాములపాడు** 2026 –27 సంవత్సరానికి సంబంధించి పాములపాడు మండలానికి 220 జీవాలకు భీమా లక్ష్యం నిర్దేశించడమైనదని పశువైద్యాధికారి డాక్టర్ పి.భాస్కర్ మీడియా సమావేశంలో తెలిపారు.పాములపాడు మండలంలోని, గొర్రెల, మేకల పెంపకం దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ పి.భాస్కర్ కోరారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ పి.భాస్కర్ మాట్లాడుతూ వివరాలకు సమీపంలోని, రైతు సేవా కేంద్రంలోని అనిమల్ హస్బెం డ్రి అసిస్టెంట్ , స్థానిక పశువైద్యాధికారిని సమర్పించాలన్నారు.పెంపకం దారులు 6 నెలలు దాటిన గొర్రెలకు, మేకలకు భీమా చేయించాలన్నారు.1 సంవత్సరము రూ"లు 6,000/- భీమా వర్తించుట కొరకు చెల్లించవలసిన ప్రీమియం 180 రూపాయలు కాగా, ప్రభుత్వ సబ్సిడీ రూ 153 పోను లబ్దిదారుడు కేవలం 27 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందనీ అన్నారు.ప్రతి గొర్రె, మేక కి తప్పని సరిగా చెవి పోగు / ట్యాగ్ వేయించాలన్నారు.ఎప్పుడైనా చెవి పోగు / ట్యాగ్ పడిపోతే వెంటనే పశువైద్య సిబ్బంది చేత కొత్త ట్యాగ్ వేయించాలనీ అన్నారు.ట్యాగ్ లేనిచో భీమా వర్తించదనీ అన్నారు.ఈ కార్యక్రమంలోసిబ్బంది తిరుమలేష్, కవిత, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎర్రకోట రాజీవ్ రెడ్డి

**నందవరం** మండలం, గురజాల గ్రామం నమస్తే ఎమ్మిగనూరు ? ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా నందవరం మండలం గురజాల గ్రామంలో 11వ రోజు కార్యక్రమానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి శ్రీకారం చుట్టారు. గ్రామానికి చేరుకున్న రాజీవ్ రెడ్డి గ్రామ నాయకులు నరసింహారెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వీరస్వామి, కురువ నరసింహులు, జాను తదితరుల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించి, పూలమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,గ్రామ ప్రజలు, రైతులు, నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ కూటమి ప్రభుత్వం ప్రకటించిన 'సూపర్ సిక్స్' హామీలు అమలయ్యాయా? ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని రాజీవ్ రెడ్డి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బీసీ సోదరులు తమ సమస్యలను రాజీవ్ రెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చారు. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చాంద్ భాషా గురజాల గ్రామస్తులు రాజారెడ్డి, పెద్ద నరసింహులు, హనుమంతు యువసేన సభ్యులు ఎం వీరేష్ మహేష్ నాగేంద్ర,రాముడు, రామకేసు, సురేష్, ని.బీముడు, కురువ రాముడు, తదితరులు..

## బీజేపీ అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా నిర్మల్ కుమార్

**రాయచోటి :** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన జిల్లా కమిటీని సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్మల్ కుమార్ బీజేపీ అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా నియమించారు.జిల్లా కార్యదర్శిగా తనను నియమించినందుకు రాష్ట్ర పార్టీ నాయకత్వానికి, అన్నమయ్య జిల్లా పార్టీ నాయకత్వానికి నిర్మల్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ బాధ్యత లభించేందుకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, బీజేపీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని నిర్మల్ కుమార్ తెలిపారు.అలాగే నూతనంగా ఎన్నికైన అన్నమయ్య జిల్లా బీజేపీ కమిటీ సభ్యులందరికీ రాయచోటి బీజేపీ నాయకుల తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.నూతన కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో బీజేపీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## తుంగభద్ర నది ఎండిపోవడంపై కూటమి ప్రభుత్వం తీరును ఎండగట్టిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి

**తుంగభద్ర జలాల కోసం రైతుల ఆవేదన**

**నందవరం** మండల పరిధిలోని గురజాల గ్రామంలో తుంగభద్ర నదిలో నీరు పూర్తిగా ఎండిపోయి, తాగు,సాగునీరు అందక రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.నదిలో కనీసం ప్రవహించే నీరు కూడా కనిపించకుండా పోయిందని పాడి పశువులకు సైతం నది తీరంలో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని గ్రామస్తులు, రాజీవ్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు తుంగభద్ర పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టాలు పూర్తిగా పడిపోయి కనీసం ప్రవాహపు జాడ కూడా లేకపోయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని రాజీవ్ రెడ్డి విమర్శించారు.తుంగభద్ర నది తీర ప్రాంత రైతులు తమ ప్రధాన సమస్యను రాజీవ్ రెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చారు. తుంగభద్ర నది నుంచి నీరు వస్తుందనే నమ్మకంతో పంటలు సాగు చేశామని, వరి నాట్లు పూర్తయిన తర్వాత నీరు అందక పొలాలు బీటలు వారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తుంగభద్ర జలాశయంలో నీరు ఉన్నప్పటికీ దిగువ ప్రాంతమైన రాయలసీమకు,నది తీర ప్రాంతాలకు సాగునీరు విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు.తమ కష్టాలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి తుంగభద్ర జలాలను రాయలసీమ రైతులకు అందించాలని కోరారు. సాగునీరు అందక ఆయకట్టు రైతుల పంటలు ఎండిపోతున్నాయని, రైతన్నలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నా కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు.ఇసుక రీచ్‌ల పేరుతో దోపిడీ నదిలో చుక్క నీరు లేక ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతుంటే, మరోవైపు ఇసుక రీచ్‌ల పేరుతో నదిని మరింతగా దోచుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## చేనులకు హంద్రీనీవా నీళ్ల నిలిపివేత:

**తీవ్ర ఆగ్రహంలో రైతన్నలు**

**అధికారుల తీరుపై మండిపడుతున్న అన్నదాతలు**

**పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన**

**పత్తికొండ** పత్తికొండ మండలం హోసూరు గ్రామం లో పంట పొలాలకు జీవనాధారమైన హంద్రీనీవా కాలువల నుంచి చేనులకు నీటిని కట్టకుండా అధికారులు ఆంక్షలు విధించడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పొలాలకు నీరు పారించుకోవడానికి వెళ్తుంటే అధికారులు అడ్డుకుంటున్నారని, దీనివల్ల కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?పంటలు ఎండిపోతున్నా పట్టవా??రాత్రింబవళ్లు కష్టపడి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేశామని, ఇప్పుడు కీలక సమయంలో నీళ్లు ఇవ్వకపోతే తాము తీవ్రంగా నష్టపోతామని రైతులు వాపోతున్నారు. తమ కళ్లముందే చేన్లు ఎండిపోతుంటే అధికారులు మాత్రం ఏమాత్రం కనికరం లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ?అధికారుల వైఖరిపై విమర్శలు ?నీటి వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించడం, కాలువల వద్ద కాపలా ఉండి నీటిని మళ్లించకుండా అడ్డుకోవడంపై స్థానిక హోసూర్ రైతు, బనగాని శ్రీనివాసులు, మండిపడుతున్నాయి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ?"సాగునీరు అందక పంట ఎండిపోతే మేము అప్పుల పాలవుతాం. అధికారులు వెంటనే స్పందించి చేనులకు నీటిని విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన బాట పడతాం."బాధిత రైతులు ?రైతుల ప్రధాన డిమాండ్లు: ?హంద్రీనీవా కాలువల నుంచి పంట పొలాలకు నీటిని తక్షణమే విడుదల చేయాలి.?చేనులకు నీళ్లు కట్టకుండా అడ్డుకుంటున్న అధికారుల తీరుపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.?చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి. ?వెంటనే అధికారులు స్పందించి తమ పంటలను కాపాడాలని, హోసూర్ గ్రామ రైతులు తదితరులు కోరుతున్నారు

## అచ్చెన్న Vs బొత్స

-మొదటిపేజీ తరువాయి

నెలకొంది. విపక్ష నేత బొత్స సత్యనారాయణపై మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు సభలో దూమారం లేపాయి. ఇద్దరి మధ్యా జరిగిన వాగ్వాదం మండలిలో వేడిని పెంచింది. వైఎస్సార్సీపీ ఆందోళన వీడకపోవడంతో మండలిని ఛైర్మన్ మంగళవారానికి వాయిదా వేశారు.

**గందరగోళం- సభ వాయిదా**

మండలి కార్యక్రమాలు ప్రారంభం కాగానే వైఎస్సార్సీపీ సభ్యులు డీఎస్సీపై ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని మండలి ఛైర్మన్ మోషేను రాజు తిరస్కరించారు. దీంతో వైఎస్సార్సీపీ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారి ఆందోళనల మధ్యే ప్రశ్నోత్తరాలు కొనసాగించారు. కేవలం 2 ప్రశ్నలే జరిగాయి. వైఎస్సార్సీపీ సభ్యుల తీరుపై మంత్రులు మనోహర్, అచ్చెన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను ఆర్డర్‌లో పెట్టాలని ఛైర్మన్‌ను కోరారు. అదే సమయంలో డీఎస్సీపై విచారణకు బొత్స డిమాండ్ చేశారు. మంత్రి అచ్చెన్న తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీపై మాట్లాడే అర్హత వైఎస్సార్సీపీకి లేదన్నారు.
బొత్సపైనా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైఎస్సార్సీపీ సభ్యులు నినాదాలు ఆపకపోవడంతో సభను కొద్దిసేపు వాయిదా వేశారు. సభ మళ్లీ ప్రారంభమయ్యాక బొత్సకు మంత్రి అచ్చెన్న క్షమాపణ చెప్పాలంటూ వైఎస్సార్సీపీ సభ్యులు నినదించారు. మంత్రి అచ్చెన్న వ్యాఖ్యలపై బొత్స అభ్యంతరం వ్యక్తం చేశారు. పని చేయటం చేతగానివారిని ఉద్దేశించి మాట్లాడే మాటనే తాను అన్నానని అందులో అసభ్యత లేదని అచ్చెన్న బదులిచ్చారు. వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళనతో సభను ఛైర్మన్ మరోసారి వాయిదా వేశారు.
విద్యుత్ చట్ట సవరణ బిల్లు: భోజన విరామం తర్వాత శాసనమండలి మళ్లీ సమావేశమైనప్పటికీ వైఎస్సార్సీపీ సభ్యులు నినాదాలు చేస్తూనే ఉన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లును సభలో పెట్టేందుకు ఛైర్మన్ అనుమతించారు. మంత్రి గొట్టిపాటి బిల్లును ప్రవేశపెట్టగా సభ ఆమోదం పొందింది. వెంటనే మండలిని వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు.

## ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి..

-మొదటిపేజీ తరువాయి

ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవ వనరుల్ని తయారు చేశాం. విద్య రంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించింది. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసింది మొదట ఎన్టీఆరే. నేను సీఎం అయిన తొలినాళ్లలోనే ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాల లేకపోవటంపై తక్షణ చర్యలు తీసుకున్నాం. ప్రతీ కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతీ మండలానికి ఓ జూనియర్ కాలేజి, ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజిని ఏర్పాటు చేశాం. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివద్ధి సాధ్యం అవుతుంది. ఉపాధ్యాయుల నియామకాలు చేయని 2019--24 మధ్య ఉన్న పాలకులు విద్యారంగంపై దబ్బాలు కొట్టుకున్నారు. ఇప్పటి వరకూ 14 డీఎస్సీలు జరిగితే, టీడీపీ, ఎన్డీయే హయాంలో 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. ఇంత వరకూ అవినీతి జరిగిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదని ముఖ్యమంత్రి అన్నారు. గత పాలకులు 5 ఏళ్ల పాటు ఒక్క టీచర్ నియామకాన్ని కూడా చేపట్టలేదు. మేం అధికారంలోకి వస్తూనే తొలి సంతకం చేసి మెగా డీఎస్సీతో 15,941 ఉద్యోగాలను భర్తీ చేశాం. కేవలం 148 రోజుల్లోనే ప్రక్రియ అంతా పారదర్శకంగా పూర్తి చేసి నియామకాలు పూర్తి చేశాం. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు సహా హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియను కట్టుదిట్టంగా చేపట్టాం. 13 సబ్జెక్టుల్లో 42 వేల ప్రశ్నల్ని ఎంపిక చేసి అత్యుత్తమ విధానంలో పరీక్ష నిర్వహించాం. 154 సెంటర్లలో పరీక్షలు సీబీటీ విధానంలో చేపట్టి ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశాం. పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేసి నియామకాలు చేశాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రాష్ట్రంలో మారిన యూడీఏల ముఖచిత్రం

-మొదటిపేజీ తరువాయి

(అనంతపురం పట్టణాభివృద్ధి సంస్థ)గా నామకరణం చేశారు.
మరోవైపు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాభివృద్ధి సంస్థ ద్వారా పట్టణాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడనున్నాయి. రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడం, రహదారులు, వంతెనలు, ఫ్లైఓవర్ల నిర్మాణం, తాగునీరు, మురుగునీటి పారుదల, పారిశుధ్యం మెరుగు తదితర విషయాలపై దృష్టి సారించనుంది. అందుకు అవసరమైన ప్రత్యేక నిధులను సర్కార్? మంజూరు చేయనుంది. అంతేకాక నగర ప్రాంతాల్లో ఉద్యానవనాలు అభివృద్ధి, పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

**అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట**

ఇప్పటివరకు భవన నిర్మాణాలను ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు నిర్మించుకోవడం, గట్టిగా ప్రశ్నిస్తే అపరాధ రుసుంతో సరిచేసేవారు. ఇకపై పెద్ద భవన నిర్మాణాలు, లేఔట్ అనుమతులను పట్టణాభివృద్ధి సంస్థ ద్వారా అనుమతులు పొందాల్సి ఉంటుంది. తద్వారా పారదర్శకంగా, నియమ నిబంధనల ప్రకారం అనుమతులు జారీకానున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జరిగే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడనుంది. పట్టణాభివృద్ధి సంస్థల పునర్?వ్యవస్థీకరణ ప్రక్రియపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ఓ ప్రకటన విడుదల చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులతో విస్తృతంగా చర్చించిన తర్వాతే ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుత జిల్లా వ్యవస్థకు అనుగుణంగా, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా యూడీఏల నిర్మాణాన్ని ఆచరణాత్మకంగా మార్చామని స్పష్టంచేశారు. తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలో పట్టణాభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయని నారాయణ పేర్కొన్నారు.

## పోలీసు వాహనాల్లోనే గంజాయి


-మొదటిపేజీ తరువాయి

అసలు రాష్ట్రాన్ని ఎక్కడికి తీసుకెళ్తున్నారంటూ ప్రశ్నించిన జగన్.. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థలోనే, అక్రమాలను అడ్డుకోవాల్సిన యంత్రాంగంతోనే అక్రమాలు చేయిస్తుంటే, వాటిలోనే అవినీతి చోటుచేసుకుంటే ప్రజలు ఎవరిని నమ్మాలి?. ఎవరికి ఫిర్యాదు చేయాలి?' అని ప్రశ్నించారు. ఈ మేరకు వైఎస్ జగన్ సోమవారం (ఆగస్టు 17) ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.
'హే రామ్...! గంజాయి, మద్యం అక్రమ రవాణాను అరికట్టాల్సిన పోలీసుల వాహనంలోనే గంజాయి, మద్యం బాటిళ్లు కనిపిస్తే... రాష్ట్రంలో పరిస్థితులు ఎంత దారుణంగా దిగజారిపోయాయో చెప్పడానికి ఇంతకంటే సాక్ష్యం ఇంకేం కావాలి?
చంద్రబాబు.. అసలు రాష్ట్రాన్ని ఎక్కడికి తీసుకెళ్తున్నారు? ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థలోనే, అక్రమాలను అడ్డుకోవాల్సిన యంత్రాంగంతోనే అక్రమాలు చేయిస్తుంటే, వాటిలోనే అవినీతి చోటుచేసుకుంటే ప్రజలు ఎవరిని నమ్మాలి? ఎవరికి ఫిర్యాదు చేయాలి?
ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, శంఖవరప్పాడు వద్ద జరిగిన దాన్ని ఏదో ఒక్క ఘటనగా కొట్టిపారేయలేం. రెండేళ్లుగా వ్యవస్థలను ప్రజలకోసం కాకుండా రాజకీయ కక్షసాధింపులకు, ప్రత్యర్థుల గొంతు నొక్కడానికి, మీ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికి, మీ ఎమ్మెల్యేలతో కలిసి కలెక్షన్లు తెచ్చిపెట్టుకోవడానికి, వాడుకున్న ఫలితమే ఈ పతనం. వ్యవస్థలను రాజకీయ ప్రయోజనాలకు, మీ కలెక్షన్లకు వాడుకుంటే చివరకు అవి ఎంతగా భ్రష్టుపడతాయో ఈ ఘటన కళ్లకు కడుతోంది.
ఈనేపథ్యంలో, ఇద్దరు ఎస్సైలు ప్రయాణిస్తున్న కారు, తాగిన మత్తులో ఉన్న డ్రైవర్ ఒక ఆటోను ఢీకొట్టడం, ఆటోలో ఉన్నవాళ్లు తీవ్రంగా గాయపడ్డం, యాక్సిడెంట్ అయిన తర్వాత ఆ కారును చుట్టుముట్టడం, ఆ కారులో ఉన్న ఇద్దరు ఎస్సైలు మత్తులో ఉన్న పరిస్థితిలో ఉండడం, ఆ కార్ డిక్కీలో గంజాయి, మద్యం, పోలీస్ యూనిఫాం దొరకడం, చివరకు అక్కడున్న ప్రజలే జర్నలిస్టులుగా మారి, జరిగిన ఘటనను వీడియో తీసి వాస్తవాలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేస్తే, "వీడియోలు తీయొద్దు, కేసులు పెడతాం" అని అక్కడకు చేరుకున్న మరో సీఐ, బెదిరిస్తున్నారంటే మీ పాలనలో పరిస్థితి ఏ స్థాయికి చేరిందో అర్థమవుతోంది. నిజాన్ని బయటపెట్టడమే నేరమా? ప్రశ్నించడమే తప్పా? ఈ ఇద్దరు పోలీసు అధికారులు ప్రైవేటు పార్టీలు నిర్వహించారని, మద్యం, గంజాయి అక్కడ వాడారని, ఆ పార్టీలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారన్న సమాచారం మరింత దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఘటనా స్థలం నుంచి కారులో ఉన్న ఆ ఇద్దరు పోలీసు అధికారులను స్థానిక టీడీపీ నాయకులు తప్పించారన్న ఆరోపణలు కూడా అత్యంత తీవ్రమైనవి. నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన వ్యవస్థతో అధికార పార్టీ నాయకుల కుమ్మక్కు ఎంత లోతుకు వెళ్లిందో ఈ ఘటన బయటపెడుతోంది. జరిగిన దాన్ని ఏదో ఒక్క ఘటనగా కొట్టిపారేయలేం. రెండేళ్లుగా వ్యవస్థలను ప్రజలకోసం కాకుండా రాజకీయ కక్షసాధింపులకు, ప్రత్యర్థుల గొంతు నొక్కడానికి, మీ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికి, మీ ఎమ్మెల్యేలతో కలిసి కలెక్షన్లు తెచ్చిపెట్టుకోవడానికి, వాడుకున్న ఫలితమే ఈ పతనం. వ్యవస్థలను రాజకీయ ప్రయోజనాలకు, మీ కలెక్షన్లకు వాడుకుంటే చివరకు అవి ఎంతగా భ్రష్టుపడతాయో ఈ ఘటన కళ్లకు కడుతోంది.
ఈనేపథ్యంలో, ఇద్దరు ఎస్సైలు ప్రయాణిస్తున్న కారు, తాగిన మత్తులో ఉన్న డ్రైవర్ ఒక ఆటోను ఢీకొట్టడం, ఆటోలో ఉన్నవాళ్లు తీవ్రంగా గాయపడ్డం, యాక్సిడెంట్ అయిన తర్వాత ఆ కారును చుట్టుముట్టడం, ఆ కారులో ఉన్న ఇద్దరు ఎస్సైలు మత్తులో ఉన్న పరిస్థితిలో ఉండడం, ఆ కార్ డిక్కీలో గంజాయి, మద్యం, పోలీస్ యూనిఫాం దొరకడం, చివరకు అక్కడున్న ప్రజలే జర్నలిస్టులుగా మారి, జరిగిన ఘటనను వీడియో తీసి వాస్తవాలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేస్తే, "వీడియోలు తీయొద్దు, కేసులు పెడతాం" అని అక్కడకు చేరుకున్న మరో సీఐ, బెదిరిస్తున్నారంటే మీ పాలనలో పరిస్థితి ఏ స్థాయికి చేరిందో అర్థమవుతోంది. నిజాన్ని బయటపెట్టడమే నేరమా? ప్రశ్నించడమే తప్పా? ఈ ఇద్దరు పోలీసు అధికారులు ప్రైవేటు పార్టీలు నిర్వహించారని, మద్యం, గంజాయి అక్కడ వాడారని, ఆ పార్టీలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారన్న సమాచారం మరింత దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఘటనా స్థలం నుంచి కారులో ఉన్న ఆ ఇద్దరు పోలీసు అధికారులను స్థానిక టీడీపీ నాయకులు తప్పించారన్న ఆరోపణలు కూడా అత్యంత తీవ్రమైనవి. నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన వ్యవస్థతో అధికార పార్టీ నాయకుల కుమ్మక్కు

# ల్యాబొరేటరీని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్‌యూనిట్ అధికారి

## -పరీక్షల వివరాలు, రికార్డులను పరిశీలించిన సిద్దయ్య





వేంపల్లె ఆగస్టు 17 (కదిలించే వార్త):

తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ల్యాబొరేటరీని పులివెందుల సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబొరేటరీ నిర్వహణ తీరును, నిర్వహిస్తున్న వైద్య పరీక్షల వివరాలను, సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ల్యాబొరేటరీకి వచ్చే రోగులకు నాణ్యమైన, ఖచ్చితమైన వైద్య పరీక్షల సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజూ నిర్వహించే పరీక్షల వివరాలను రికార్డుల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. రక్త పరీక్షలతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలను త్వరితగతిన పూర్తి చేసి, రోగులకు సకాలంలో నివేదికలు అందించాలని తెలిపారు. ల్యాబొరేటరీలో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, పరీక్షలకు అవసరమైన పరికరాలు, కెమికల్స్‌ను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. రోగులకు మెరుగైన వైద్య పరీక్షల సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సిద్దయ్య సూచించారు. ఈ తనిఖీలో ల్యాబ్ టెక్నీషియన్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావిత ప్రాంతంలో చీని తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

## - రైతులకు తోటల నిర్వహణపై పలు సూచనలు





వేంపల్లె ఆగస్టు 17 (కదిలించే వార్త):

ఎల్‌నినో ప్రభావిత ప్రాంతమైన వేంపల్లె మండలం నాగూరు గ్రామంలోని చీని తోటలను ఉత్సాహంపేట/ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఎక్స్‌టెన్షన్ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీవిద్య రాణి, ఉద్యాన విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. ఫిరోజ్ హుస్సేన్ మంగళవారం పరిశీలించారు. తోటల పరిస్థితిని పరిశీలించిన అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. చీని తోటల్లో ఎండిపోయిన కొమ్మలు, పుల్లలను తొలగించి ప్రూనింగ్ చేసిన అనంతరం బ్లైటాక్స్ మందును పిచికారీ చేయాలని సూచించారు. అదేవిధంగా మిడ్జ్ (నల్లి), తామర పురుగులు, జింక తేనె పురుగుల ఉధృతిని ఎప్పటికప్పుడు గమనిస్తూ, అవసరాన్ని బట్టి తగిన పురుగు మందులను వినియోగించాలని తెలిపారు. సూక్ష్మధాతు లోపాలను నివారించేందుకు 'ఏపీ సిట్రస్ స్పెషల్'ను లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు. చెట్ల చుట్టూ బేసిన్లు ఏర్పాటు చేసి, మొక్కలకు అవసరమైనంత తేమ మాత్రమే అందేలా చూడాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ తోటల్లో తేమను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. తోటల్లో కలుపు మొక్కలు పెరగకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో చీని తోటల యాజమాన్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) ఈ. మహేశ్వర్ నాయక్‌తో పాటు రామిరెడ్డిపల్లెకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# జి.వి. రెడ్డిని ఆప్యాయంగా పలకరించిన సీఎం చంద్రబాబు

## -పార్టీలోకి పునరాగమనం చేయాలి: టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి



వేంపల్లె ఆగస్టు17 (కదిలించే వార్త):

హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఎస్ఆర్ఆర్ ప్రాజెక్ట్స్ ఎండీ అల్లూరి శ్రీనివాస్ కుమారుడి వివాహ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హాజరైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని ప్రముఖ న్యాయవాది జి.వి. రెడ్డి ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జి.వి. రెడ్డిని ప్రత్యేకంగా పలకరించి ఆయన ఆరోగ్యం, న్యాయవాద వృత్తికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీలు చూసుకుని విజయవాడకు రావాలని, అక్కడ వివరంగా మాట్లాడుకుందామని సీఎం చంద్రబాబు ఆహ్వానించినట్లు తెలిపారు. దీనికి స్పందించిన జి.వి. రెడ్డి త్వరలోనే అపాయింట్‌మెంట్ తీసుకుని విజయవాడకు వచ్చి కలుస్తానని చెప్పినట్లు పేర్కొన్నారు.

### పార్టీలోకి పునరాగమనం చేయాలి

ఈ ఆత్మీయ భేటీపై టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి స్పందిస్తూ జి.వి. రెడ్డి తిరిగి క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చి పార్టీలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. న్యాయవాదిగా, రాజకీయ వ్యవహారాలపై అవగాహన కలిగిన వ్యక్తిగా జి.వి. రెడ్డి అనుభవం పార్టీకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జి.వి. రెడ్డి వంటి సీనియర్ నాయకులు తిరిగి రాజకీయాల్లోకి వస్తే పార్టీ బలోపేతానికి తోడ్పడటంతో పాటు యువతకు మార్గనిర్దేశం చేయగలరని అన్నారు. ఆయన అనుభవం, సేవలు పార్టీ కార్యకర్తలకు, యువతకు స్ఫూర్తినిస్తాయని పేర్కొంటూ, తిరిగి క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సేవలో భాగస్వాములు కావాలని వేణుగోపాల్ రెడ్డి కోరారు. వివాహ వేడుకకు పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలి

## - కలెక్టర్ కు వెటరన్ జర్నలిస్టుల విజ్ఞప్తి

కడప కదిలించే వార్త ఆగస్టు 17

పత్రికా వ్యవస్థలో సుదీర్ఘ అనుభవం కలిగిన వెటర్న్ జర్నలిస్టులకు ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ కు వెటరన్ జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు కడప కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం వారు ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. కడప జిల్లా పరిధిలోని వెటరన్ జర్నలిస్టులమైన తాము గత రెండు దశాబ్దాలుగా పత్రికా రంగంలో పనిచేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సేవలందిస్తున్నాము. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం, సమాజంలో జరుగుతున్న పరిణామాలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనది. పత్రికా రంగంలో సుమారు 20 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం సేవలందించి, 60 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులను వెటరన్ జర్నలిస్టులుగా ప్రభుత్వం గుర్తిస్తున్న విషయం తెలిసిందే. అయితే వయోభారం, ఆదాయ వనరులు తగ్గిపోవడం, కుటుంబ బాధ్యతలు పెరగడం వంటి కారణాలతో వృద్ధాప్యంలో అనేక మంది వెటరన్ జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ఇప్పటికే పెన్షన్ సౌకర్యం అమలులో ఉన్న నేపథ్యంలో, అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ అర్హత కలిగిన వెటరన్ జర్నలిస్టులకు గౌరవప్రదమైన నెలవారీ పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని మా విజ్ఞప్తి. జర్నలిస్టులుగా మా జీవితంలోని అత్యంత విలువైన సంవత్సరాలను ప్రజాసేవకు అంకితం చేసిన మాకు వృద్ధాప్యంలో ప్రభుత్వం అందించే పెన్షన్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు.. మా కుటుంబాలకు ఒక భరోసా, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుంది. కావున కడప జిల్లాలోని వెటరన్ జర్నలిస్టుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, మా సమస్యను గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు, సంబంధిత సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ఆంధ్రప్రదేశ్‌లో వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము. మా విజ్ఞప్తిని మానవతా దృక్పథంతో పరిశీలించి, వృద్ధాప్యంలో ఉన్న వెటరన్ జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలిచేలా కృషి చేయాలని వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, బాలకృష్ణారెడ్డి, గురప్ప, శేషారెడ్డి, గోపాలకృష్ణ, వెంకటేష్, మహబూబ్ బాషా, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో నూతన అసోసియేట్ డీన్ అకాడమిక్స్ నియామకం

## - పీయూసీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు అకాడమిక్ వ్యవహారాల పర్యవేక్షణ



వేంపల్లె ఆగస్టు 17 (కదిలించే వార్త):

ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో నూతన అసోసియేట్ డీన్ అకాడమిక్స్‌లను నియమించినట్లు పరిపాలనాధికారి డాక్టర్ పి. రవికుమార్, డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయప్రకాష్ తెలిపారు. కెమిస్ట్రీ విభాగంలో మెంటార్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బి. ఈశ్వర్ నాయక్‌ను పీయూసీ విద్యార్థులకు అసోసియేట్ డీన్ అకాడమిక్స్‌గా నియమించినట్లు వెల్లడించారు. అదేవిధంగా ఈఈఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న షేక్ కాజా హుస్సేన్‌ను ఇంజనీరింగ్ విద్యార్థులకు అసోసియేట్ డీన్ అకాడమిక్స్‌గా నియమించినట్లు తెలిపారు. విద్యార్థుల అకాడమిక్ పురోగతి, విద్యా కార్యక్రమాల సమన్వయం, బోధనకు సంబంధించిన అంశాల పర్యవేక్షణలో నూతనంగా నియమితులైన అసోసియేట్ డీన్లు కీలక పాత్ర పోషించనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు వారి విద్యా ప్రగతికి అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు ఈ నియామకాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

# ఎల్-నినో ప్రభావంతో నీటి సంక్షోభం --

## -పులివెందుల నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చడంలో ప్రభుత్వం విఫలం

## -చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులను సమర్థవంతంగా వినియోగించాలి

## -కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త, ఆగస్టు 17,

ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, జలవనరుల్లో నీటి నిల్వలు తగ్గిపోవడం కారణంగా పులివెందుల నియోజకవర్గంలోని అనేక గ్రామాలు తీవ్రమైన తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నాయని కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నీటి సమస్యల గురించి నాడు మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళికలు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. పులివెందుల ప్రాంతానికి ప్రధాన తాగునీటి వనరుగా ఉన్న చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన స్థాయిలో సరఫరా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రూ.480 కోట్లతో చేపట్టిన పులివెందుల వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా 65 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల నీటి శుద్ధి కేంద్రం, సుమారు 1,300--1,400 కిలోమీటర్ల పైప్‌లైన్ వ్యవస్థ ద్వారా పులివెందుల, లింగాల, వేంపల్లి, తొండూరు, చక్రాయపేట, సింహాద్రిపురం, వేముల మండలాలకు తాగునీరు అందించే లక్ష్యాన్ని పెట్టుకున్నారని తెలిపారు. అయితే ప్రాజెక్టు పూర్తి స్థాయి వినియోగంలోకి వచ్చినప్పటికీ, కొన్ని గ్రామాల్లో నీటి సరఫరా సమస్యలు కొనసాగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం ఎల్-నినో ప్రభావం వల్ల వర్షాలు తగ్గడం, భూగర్భ జలాలు పడిపోవడం, బోర్లపై ఆధారపడటం పెరగడం వల్ల రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పులివెందుల నియోజకవర్గ వ్యవసాయ రంగం ప్రధానంగా అరటి, బత్తాయి, వేరుశనగ వంటి పంటలపై ఆధారపడి ఉందని, వీటికి అవసరమైన సాగునీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. గండికోట రిజర్వాయర్, గండికోట ఎత్తిపోతల పథకం, పైడిపాలెం రిజర్వాయర్, పులివెందుల బ్రాంచ్ కెనాల్ వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించి సాగునీటి సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ప్రస్తుతం నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం:

ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరా కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని,
వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనులను పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని,
అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా తక్షణ నీటి సరఫరా చేపట్టాలని,
భూగర్భ జలాల పరిరక్షణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని,
రైతులకు మైక్రో ఇరిగేషన్ పద్ధతులను ప్రోత్సహించాలని

మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల దాహార్తి, రైతుల సాగునీటి సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పులివెందుల నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# నీటి సంక్షోభంతో పులివెందుల ప్రజల అవస్థలు.. ప్రభుత్వం స్పందించాలి

## -సీబీఆర్, వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టులను సమర్థవంతంగా వినియోగించాలి

## - కాంగ్రెస్ నేత ధ్రువ కుమార్ రెడ్డి



వేంపల్లె ఆగస్టు 17 (కదిలించే వార్త):

ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి, జలవనరుల్లో నీటి నిల్వలు పడిపోవడంతో పులివెందుల నియోజకవర్గంలోని పలు గ్రామాలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నాయని కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సోమవారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని అన్నారు. నీటి కొరతను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం ఆ దిశగా తగిన ప్రణాళిక రూపొందించలేదని ఆరోపించారు. పులివెందుల ప్రాంతానికి ప్రధాన తాగునీటి వనరుగా ఉన్న చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్)లో నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ, గ్రామాలకు అవసరమైన మేరకు తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రూ.480 కోట్లతో చేపట్టిన పులివెందుల వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ప్రాజెక్టు ద్వారా 65 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి శుద్ధి కేంద్రం, సుమారు 1,300--1,400 కిలోమీటర్ల పైప్‌లైన్ వ్యవస్థ ద్వారా పులివెందుల నియోజకవర్గంలోని పలు మండలాలకు తాగునీరు అందించాలనే లక్ష్యం ఉందని తెలిపారు. అయినప్పటికీ కొన్ని గ్రామాల్లో నీటి సమస్య కొనసాగడం ఆందోళన కలిగించే అంశమన్నారు. వర్షాలు తగ్గడం, భూగర్భ జలాలు పడిపోవడంతో బోర్లపై ఆధారపడటం పెరిగి రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్రువ కుమార్ రెడ్డి తెలిపారు. అరటి, బత్తాయి, వేరుశనగ వంటి పంటలకు సాగునీరు అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గండికోట రిజర్వాయర్, గండికోట ఎత్తిపోతల పథకం, పైడిపాలెం రిజర్వాయర్, పులివెందుల బ్రాంచ్ కెనాల్ వ్యవస్థలను సమర్థవంతంగా నిర్వహించి సాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా తక్షణమే నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వాటర్‌గ్రిడ్ పనులను పర్యవేక్షించడంతో పాటు భూగర్భ జలాల పరిరక్షణకు శాశ్వత చర్యలు చేపట్టాలని, రైతులను మైక్రో ఇరిగేషన్ విధానాల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ప్రజల తాగునీటి, రైతుల సాగునీటి సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని ధ్రువ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పులివెందుల నియోజకవర్గ ప్రజలకు నీటి సమస్య నుంచి ఉపశమనం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పూజారి చంద్రశేఖర్ ను పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఆగస్టు 17

పులివెందుల పట్టణంలోని గుంత బజార్ సమీపంలో నివాసముంటున్న అంకాలమ్మ తల్లి దేవస్థాన పూజారి చంద్రశేఖర్ అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, లు ఆయన నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. సమయానికి మందులు వేసుకుంటూ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. అధైర్య పడవద్దని వైకాపా పార్టీ అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోటం శెట్టి హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఆగస్టు 17



పులివెందుల పట్టణలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. శ్రావణ మాసం సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరిగిందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నరు.

# ఈశ్వరీ దేవి జయంతి ఉత్సవాల్లో ఆకట్టుకున్న అన్నదాన సేవలు



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 17

స్థానిక శ్రీ ఈశ్వరీ దేవి మఠంలో జయంతి మహోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ కోలాహలంగా సాగుతున్నాయి. మఠాధిపతి శ్రీ వీర శివ కుమార స్వాముల వారి పర్యవేక్షణలో సోమవారం మధ్యాహ్నం భక్తులకు నిర్వహించిన మహోన్నత అన్నప్రసాద వితరణ విశేషంగా ఆకట్టుకుంది. ఈ పుణ్యకార్యానికి బద్వేల్‌కు చెందిన ప్రముఖ దాతలు ధరిమిశెట్టి కుటుంబీకులు ఆర్థిక సౌజన్యాన్ని అందించారు. కీ.శే. ధరిమిశెట్టి వెంకటయ్య--ఆదిలక్ష్మమ్మ దంపతుల స్మారకార్థం వారి కుమారుడు వెంకటసుబ్బయ్య--లక్ష్మి, మనుమడు (స్థానిక బలిజ అన్నదాన సత్రం అధ్యక్షుడు) ధరిమిశెట్టి శ్రీనివాసులు రాయల్--శ్రీదేవి దంపతులు తమ పిల్లలు వరుణ్‌కుమార్, వీరేన్‌కుమార్, రిత్విక్ రాయల్, తేజస్వినిలతో కలిసి ఈ అన్నదానాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ఉత్సవాలకు విచ్చేసిన 500 మందికి పైగా భక్తులకు భక్తిప్రపత్తులతో అన్నప్రసాదాలు వడ్డించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు ఆకలి తీర్చే ఇటువంటి అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ తెలగ కాపు నిత్య అన్నదాన సంఘం మేనేజర్ కొక్కు రవి రాయల్, సభ్యులు అంబిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, కోనేటి వెంకటసుబ్బయ్య, ఆకుల వీరయ్య, ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య, ఆకుల శివ, ఆకుల కొండయ్య, శాసనాలు శివరామకృష్ణ, వినుకొండ వెంకటనారాయణ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం

వేముల కదిలించే వార్త ఆగస్టు 17

వేముల మండలం చాగలేరు గ్రామంలోని శ్రీ వినాయక స్వామి ఆలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవంలో, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి , పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి భరత్ రెడ్డి గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లి వేముల మండల టీడీపీ అధ్యక్షుడు బ్రహ్మయ్య , వేముల మండల క్లస్టర్ ఇంచార్జ్, ధ్వజస్తంభ దాత బొగ్గుల (చాగలేరు) భాస్కర్ రెడ్డి గారి ఆహ్వానం మేరకులి ఈ కార్యక్రమానికి హాజరై, ఆలయ అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరించిన ధ్వజస్తంభ దాత భాస్కర్ రెడ్డి గారిని అభినందించారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు ఆలయాలు, ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల మండల టీడీపీ అధ్యక్షుడు బ్రహ్మయ్య , వేముల మండల క్లస్టర్ ఇంచార్జ్ బొగ్గుల భాస్కర్ రెడ్డి , పార్నపల్లె ధన , కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# ప్రతిభ చాటుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులు

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 17



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల బెస్తవారిపల్లె పులివెందుల మండలం విద్యార్థులు ఆగస్టు 10 మరియు 11 వ తారీకు కడప నగరంలోని మున్సిపల్ స్టేడియంలో అమరావతి ఛాంపియన్షిప్ సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది .ఈ పోటీలో కబడ్డీ మరియు ఖోఖో లో బెస్తవారిపల్లె విద్యార్థులు మొదటి స్థానం సాధించడం జరిగింది. అంతేకాకుండా ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. డి మనోజ్ టి నరేంద్ర యు హర్షవర్ధన్ ఎం అనుదీప్ ఎస్ చింటూ మరియు ఖోఖో లో కూడా ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. జి కిషోర్ ఎం విజయ్ టి వెంకటకృష్ణ సి హర్షవర్ధన్ డి హేమంత్ అలానే పొద్దుటూరులో జరిగిన అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన లాంగ్ జంపులో రాష్ట్రానికి సెలెక్ట్ కావడం జరిగింది. తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి లాంగ్ జంప్ జి సాయి కృష్ణ ద్వితీయ స్థానం సాధించడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సి నర్సింహులు వైస్ ప్రిన్సిపాల్ టీవీ సుబ్బయ్య పిడి రామిరెడ్డి పిఈటి సురేంద్ర మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులుని అభినందించడం జరిగింది.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

## -500 గ్రాములు విలువైన గంజా ను స్వాధీనం ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 17 అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు అని,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా పోలీసులు మరియు యంత్రాంగం తీవ్రంగా పరిగణిస్తుందని, పులివెందుల పరిసర ప్రాంతాల్లో ఇలాంటి వాటిపై నిరంతరం నిఘా ఉంటుందని పులివెందుల అర్బన్ సిఐ శ్రీరామ్ తెలియజేస్తూ 500 గ్రాములు విలువైన గంజా ను స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా వివరాలు తెలుపుతూ పోలీసులకు రాబడిన సమాచారం మేరకుఎర్రబెల్లి గ్రామం పులివెందుల మండల చెందిన చింత శేఖర్ 62 సంవత్సరాలు మరియు చింత రమణ 44 సంవత్సరాలు మన ఇద్దరినీ వాళ్ళ ఇంటి పెరట్లో గంజాయి మొక్కలు సాగు చేస్తున్న గా నిన్న దినం అరెస్టు చేసి 17వ తేదీ సోమవారంపులివెందుల మేజిస్ట్రేట్ ముందర హాజరు పరచడ మైనది మేజిస్ట్రేట్ వారి యిద్దరికి రిమాండ్ ఇవ్వడ మైనది వారి వద్ద నుండి ఐదు గాంజా మొక్కలు సుమారు 500 గ్రాములు విలువైన గంజా ను స్వాధీనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భార్యాభర్తల పై దాడి ఘటనలో నిందితులు అరెస్ట్

లింగాల కదిలించే వార్త ఆగస్టు 17



లింగాల మండల పరిధిలోని ఎగువ లింగాల గ్రామంలో ఆదివారం రాత్రి భార్యాభర్తల పై దాడి జరిగిన సంఘటనలో ఇరువురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై డి జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. లింగాల ఎస్ఐ కథనం మేరకు గత కొన్ని సంవత్సరాలుగా కత్తి రామచంద్రుడు, భార్య చంద్రావతికి నిందితులు వెన్నపూస నాగప్రసాద్, రవితేజకు ఆస్తి విషయంలో గొడవలు జరుగుతూ ఉండేవి. ఈ గొడవలు తారాస్థాయికి చేరి చివరకు ఆదివారం రాత్రి వెన్నపూస నాగప్రసాద్, వెన్నపూస రవితేజలు ఇరువురు కలిసి మద్యం సేవించి మోటార్ సైకిల్ పై రామచంద్రుడు ఇంటి వద్దకు వెళ్లి కత్తి,వేటకొడవలతో రామచంద్రుడు అతని భార్య చంద్రావతిపై దాడి చేసి పారిపోయారు. తన సిబ్బందితో ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డిహుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితులైన వెన్నపూస నాగప్రసాద్, రవితేజలను సోమవారం సాయంత్రం లింగాల గ్రామ సమీపంలోని లోపటనూతల క్రాస్ వద్ద అదుపులోకి తీసుకొని వీరిపై బిఎన్ఎస్ 109(1) సెక్షన్ ప్రకారం అటెంటు మర్డర్ కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.

# టెట్‌పై గళమెత్తితే సస్పెన్షన్ చేస్తారా?

## -సంగమేశ్వర్‌రెడ్డి సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలి
## -ఎస్ టీ యు ఏ పి వేంపల్లె ప్రాంతీయ శాఖ



వేంపల్లె ఆగస్టు 17:(కదిలించే వార్త)

రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్న టెట్ సమస్యపై ప్రాతినిధ్యం వహించిన సంఘ నాయకుడు సంగమేశ్వర్‌రెడ్డిని ఎలాంటి ప్రాథమిక విచారణ లేకుండా సస్పెండ్ చేయడం దారుణమని ఎస్ టీ యు ఏ పి వేంపల్లి ప్రాంతీయ శాఖ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.?రీజియన్ కన్వీనర్ వి. ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఉత్పన్నమైన టెట్ సమస్యను వివిధ స్థాయిల్లో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేందుకు సంగమేశ్వర్‌రెడ్డి నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఉపాధ్యాయులందరూ టెట్‌లో ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతోనే ఎస్ టీ యు ఏ పి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా తరగతులు కూడా నిర్వహించినట్లు గుర్తుచేశారు. టెట్ సమస్యను కేంద్ర విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నించడమే జరిగిందని, ఇందులో ఎలాంటి ఇతర దురుద్దేశాలు లేవని స్పష్టం చేశారు. ఎస్ టీ యు ఏ పి ఎప్పుడూ డిఎస్‌సి అంశాన్ని ప్రస్తావించలేదని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రాతినిధ్యం వహించినందుకు ఒక సంఘ నాయకుడిపై కనీస విచారణ లేకుండా సస్పెన్షన్ వేటు వేయడం సరికాదన్నారు. ఉన్నతాధికారులు పూర్తి విషయాలను పరిశీలించి, వాస్తవాలను పరిగణన లోకి తీసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. సంగమేశ్వర్‌రెడ్డి సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేసి బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ టీ యు ఏ పి సీనియర్ నాయకులు ఎస్. నరసింహారెడ్డి, వేంపల్లి, చక్రాయపేట మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఇతర సంఘ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడ్డగుట్టలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ




కడప/సికింద్రాబాద్ ఆగస్టు 17 కదిలించే వార్త 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 1(టి) గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ, సికింద్రాబాద్ గ్రూప్ ఆధ్వర్యంలో అడ్డగుట్ట, తుకారాం గేట్ ప్రాంతాల్లో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ సంగీత కుమారి పర్యవేక్షణలో జరిగిన ఈ ర్యాలీ జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రారంభమైంది. ఎన్‌సీసీ కేడెట్లు 2,400 అడుగుల భారీ జాతీయ జెండాను చేతబూని సుమారు 7 కిలోమీటర్ల మేర ర్యాలీ నిర్వహించారు. రహదారికి ఇరువైపులా ఉన్న ప్రజలు కేడెట్లపై పూలవర్షం కురిపిస్తూ, దేశభక్తి నినాదాలతో ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ కర్నల్ సంగీత కుమారి మాట్లాడుతూ జాతీయ జెండా దేశ ప్రతిష్టకు, సమైక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి, ఐక్యతా భావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో 13 విద్యాసంస్థలకు చెందిన 387 మంది ఎన్‌సీసీ గర్ల్ కేడెట్లు, పీఐ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు. మొత్తం ఆరుగురు ఏఎన్‌ఓలు, ఇద్దరు సీటీఓలు, ఇద్దరు పీఐ సిబ్బంది పర్యవేక్షణలో ర్యాలీ క్రమశిక్షణగా సాగింది. విద్యార్థినులు ప్రదర్శించిన దేశభక్తి, క్రమశిక్షణ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

# రాష్ట్రస్థాయి ప్లీనరీలను విజయవంతం చేయండి

## - ఆర్ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్

కడప ఆగస్టు 17 కదిలించే వార్త

ఈ నెల 24, 25, 26 తేదీల్లో రాజమండ్రిలో నిర్వహించనున్న ఆర్ఎస్‌యూ రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆర్ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్ పిలుపునిచ్చారు. రాజంపేటలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో ప్లీనరీ కరపత్రాలను కళాశాల డైరెక్టర్ శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ప్లీనరీలో చర్చలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, మేధావులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ నాయకులు జస్వంత్, కిరణ్, ప్రమోద్, శివ తదితరులు పాల్గొన్నారు.



కదిలించే వార్త
తెలుగు దినపత్రిక



## పూర్వ విద్యార్థి ప్రదీప్ సేవలు అభినందనీయం



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 17పులివెందులలోనిశ్రీ సరస్వతీ విద్యా మందిరం పూర్వ విద్యార్థి ప్రదీప్ రెడ్డి సేవలు అభినందనీయమని పాఠశాల జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం శ్రీ సరస్వతీ విద్యా మందిరం హై స్కూల్ పాఠశాల పూర్వ విద్యార్థుల అయినటువంటి ప్రదీప్ రెడ్డి పాఠశాల అభివృద్ధి నిమిత్తం 50వేల రూపాయలు అందించడం మంచి పరిణామం అని కోరుకుంటూ ప్రదీప్ రెడ్డిని జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా దృశ్యాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి దినేష్ కుమార్, పాఠశాల సిబ్బంది సరిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ 52 ఏళ్ల పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేయలేదు: విజయ జ్యోతి




కడప, ఆగస్టు 17: కదిలించే వార్త

సోనియా గాంధీ వందేమాతరం గీతాన్ని ఆపాలని సూచించారంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ఆరోపణలను కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి తీవ్రంగా ఖండించారు. సోమవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అనారోగ్యంతో ఎక్కువసేపు నిలబడలేని పరిస్థితిలో ఉండటంతో కార్యక్రమం నిర్వహణకు సంబంధించి సోనియా గాంధీ సైగ చేశారని విజయ జ్యోతి తెలిపారు. సోనియా గాంధీపై అమిత్ షా చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆమె పేర్కొన్నారు.అదే సమయంలో బీజేపీకి సైద్ధాంతిక మార్గదర్శక సంస్థగా ఉన్న ఆర్ఎస్ఎస్‌పై విజయ జ్యోతి విమర్శలు చేశారు. జాతీయ పతాకాన్ని అంగీకరించకుండా కాషాయ జెండానే ఉండాలని గతంలో పట్టుబట్టిన ఆర్ఎస్ఎస్ వైఖరిపై అమిత్ షా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఆర్ఎస్ఎస్ గత వైఖరిపై ఎప్పుడు క్షమాపణ చెబుతారని ఆమె ప్రశ్నించారు. కీలకమైన ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీజేపీ వందేమాతరం అంశాన్ని అనవసర వివాదంగా మారుస్తోందని విజయ జ్యోతి ఆరోపించారు.

## శ్రీవారి పుష్కరిణీలో అదనపు ఈవో తనిఖీలు



తిరుపతి రూరల్ కదిలించే వార్త 17 ఆగస్టు

తిరుమలలో జరగబోయే బ్రహ్మోత్సవాలకి సెప్టెంబర్ 15 నుండి 23వ తేది వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో శ్రీవారి పుష్కరిణీ మరమ్మతు పనులను సోమవారం టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పుష్కరిణీలో భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పుష్కరిణీ లోతు తెలిసేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు.ఈ తనిఖీల్లో ఎస్ఈ వేణుగోపాల్, డిప్యూటీ ఈవో శ్రీ భాస్కర్, ఈఈలు సుధాకర్, శ్రీనివాసరావు, డిఈ చంద్ర శేఖర్, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థకు 34వినతులు.

### -కమిషనర్ ఎం.జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 17 ఆగస్టు

తిరుపతిలో నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 34 వినతులు వచ్చాయని కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 15 మంది, కార్యాలయంకు నేరుగా వచ్చి 19 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. కాగా గోపాల్ రాజు కాలనీలో ఏర్పాటు చేసి ఆర్.ఓ.ప్లాంట్ వలన ఇబ్బందిగా ఉందని, గొల్లవాణి గుంటలో తెలుగుగంగ పైప్ లైన్, కాలువలు, రోడ్లు ఏర్పాటు చేయాలని, అనుమతి లేకుండా జాయింట్ హౌస్ టాక్స్ ను రికార్డుల్లో మార్పు చేశారు చర్యలు తీసుకోవాలని, ఎస్.బి.ఐ కాలనీలో రోడ్లపై మురుగునీరు ప్రవహించడంతో రోగాలు వస్తున్నాయని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, కొర్లగుంటలోని కాలువలో చెత్త, మట్టి వేయడం వలన నీరు ఆగి దుర్వాసన వస్తోంది పరిష్కరించాలని, కొరమేను గుంటలో కాలువపై స్లాబ్, రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని, వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని, సుబ్బారెడ్డి నగర్ లో అనధికారిక నిర్మాణాలు అడ్డుకోవాలని, రెడ్డిగుంటలో తెలుగు గంగ నీరు ఇవ్వాలని, చేపల మార్కెట్ వద్ద కాలుష్యం, దుర్వాసన ఎక్కువగా ఉండి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు శిల్ప, మధు, రాజు, మేనేజర్ హాసీమ్, సర్వేయర్ గురువారెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 224 అర్జీలు

తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 17 ఆగస్టు

తిరుపతిలో కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, భరత్ నాయక్, నాగార్జున, ట్రైని డిప్యూటీ కలెక్టర్. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ-143, పోలీస్-20, పంచాయతీ రాజ్-14,సర్వే సెటిల్మెంట్స్ మరియు భూ రికార్డులు-10,విద్యుత్ శాఖ -5, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ-5,స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డు -4, పౌర సరఫరాలు -3,పురపాలక శాఖ -2, ప్రజారోగ్య శాఖ -2, గ్రామీణాభివృద్ధి శాఖ -1, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ-1, రహదారులు మరియు భవనాలు- 1ఏపీ క్రీడాసంస్థ -1, తుడా -1, కుటుంబ సంక్షేమ శాఖ-1,జలవనరుల శాఖ -1, పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఎగుమతుల -1, గృహనిర్మాణ సంస్థ -1,అటవీ శాఖ -1, గనులు మరియు భూగర్భ శాఖ -1, పాఠశాల విద్య-1,ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ -1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్-1, భూగర్భ జలాలు - 1, మత్స్య శాఖ -1 వెరసి మొత్తం 224. అర్జీలు రావడం జరిగిందని సంబంధిత



అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమాల లక్ష్యాలను ఈనెల 22 లోగా పూర్తి చేయాలి

### -: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 17 :

– గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈనెల 22వ తేదీ స్వర్ణాంధ్ర – స్వచ్ఛంధ్ర కార్యక్రమానికి సంబంధించి అనంతపురం జిల్లాలో పర్యటించే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛంధ్ర కార్యక్రమాల లక్ష్యాలను అధికారులు ఈనెల 22 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు.– సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు సీఎం పర్యటన నేపథ్యంలో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (ఖూ×'ం)పై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన నేపథ్యంలో, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ కి సంబంధించి కేటాయించిన లక్ష్యాలను ఈనెల 22వ తేదీ లోపల పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం పర్యటనకు ఇంకా ఐదు రోజులు గడువు ఉందని, అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్వర్ణాంధ్ర – స్వచ్ఛంధ్ర కార్యక్రమాల లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఇందులో ముఖ్యంగా ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ల నిర్వహణ, స్వచ్ఛ రథంలు, రోజు చెత్త సేకరణ, కమ్యూనిటీ సోక్ పిట్లు, మ్యాజిక్ డ్రైన్స్, కంపోస్ట్ పిట్లు, కిచెన్ గార్డెన్, స్వచ్ఛంధ్ర కింద క్లీనింగ్ యక్టివిటీల కు సంబంధించి ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతన పూర్తి చేయాలన్నారు.– ప్రతి నెల మూడవ శనివారం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం "స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర" కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలో ముఖ్యంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని, వేస్ట్ మేనేజ్మెంట్ పాటించి మన పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే



విధంగా ప్రజలకు స్వర్ణాంధ్ర– స్వచ్ఛంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ బయట వేయరాదని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త తరలించే సిబ్బందికి ఇవ్వాలని, దీనిపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి శైలజ, మెప్మా పీడీ విశ్వజ్యోతి, హౌసింగ్ పీడీ శైలజ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఇసుక అందుబాటులో ఉంచాలి..

### - : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 17 :

– జిల్లాలో ఎలాంటి కొరత లేకుండా అందరికీ ఇసుక అందుబాటులో ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ (ఞూజ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, మైన్స్ ఎడి ఆదినారాయణ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి గంగాధర్, డిపిఓ నాగరాజునాయుడు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.– ఈ సమావేశంలో ప్రజలందరికీ ఇసుక సులభంగా, అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డికాస్టింగ్ పట్టా భూములకు సంబంధించి స్టేట్ క్లియరెన్స్ మరియు అనుమతులు తీసుకురావడానికి రెండు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలోని ఓపెన్ సాండ్ రీచ్‌కి సంబంధించి ఇసిసిఎఫ్ అనుమతులు, తదితర క్లియరెన్సులు సాధించడానికి కమిటీ ఆమోదం తెలిపింది. కర్తలపర్తి ఓపెన్ సాండ్ రీచ్‌కు ఇసిసిఎఫ్‌తో సహా అన్ని రకాల అనుమతులు పూర్తి కావడంతో, త్వరలోనే టెండర్లు పిలవాలని



నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇసుక కొరత లేకుండా, అందరికీ అందుబాటులోనే లభించేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## తాడిపత్రి భూ వ్యవహారంలో 4 మంది ఉద్యోగుల సస్పెన్షన్..

### - : మరో 3 మందికి ఛార్జ్ మెమోలు జారీ..

### - : ప్రభుత్వ భూములు, ల్యాండ్ సీలింగ్ భూములు మరియు నిషేధిత ఆస్తులకు సంబంధించిన రికార్డుల పరిశీలనలో, విధి నిర్వహణలో నిర్లక్ష్యం లేదా రికార్డుల ధృవీకరణలో లోపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోము..

### - : నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటాం..

### - : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 17 :- తాడిపత్రి మండలం, తాడిపత్రి గ్రామంలోని సర్వే నం.770-జు2లోని ూూ.2.40 సెంట్ల భూమిని రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22-ూ(1)(ు) నిషేధిత ఆస్తుల జాబితా నుంచి తొలగించేందుకు జరిగిన ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమగ్రంగా రికార్డులను పరిశీలించారు.– రికార్డుల పరిశీలనలో భాగంగా ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లోని నమోదులో మార్పులు జరిగినట్లు కనిపించడం, తహసీల్దార్ కార్యాలయంలో ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లో 17, 18 పేజీలు కనిపించకపోవడం, 1-దీ రిజిస్టర్ మరియు అడంగల్ లో డి.పట్టా (ూ.జ.)గా నమోదు ఉండటం, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో "సీలింగ్ ల్యాండ్" ప్రస్తావన ఉండటం, అలాగే ఆర్డీఓ కార్యాలయంలోని ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లో జ.జ.చీశీ.2963/75 తాడిపత్రి కింద సర్వే నంబర్ 770-జు2, ూూ.2.40 సెంట్లకు సంబంధించిన నమోదు ఉండటం వంటి అంశాలు గుర్తించబడ్డాయి.– ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు భూ రికార్డులను సక్రమంగా పరిశీలించకపోవడం, అవసరమైన విచారణ/ధృవీకరణ చేయకపోవడం, రికార్డుల్లోని వ్యత్యాసాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడం మరియు విధి నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించకపోవడం వంటి అభియోగాలపై నిబంధనల ప్రకారం శాఖాపరమైన చర్యలు చేపట్టారు.

### 4 మంది ఉద్యోగుల సస్పెన్షన్..:

– తాడిపత్రి అప్పటి తహసీల్దార్ (ఖీూజ) మరియు ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దార్ జి.సోమశేఖర్ సంబంధిత రెవెన్యూ, ల్యాండ్ సీలింగ్ రికార్డులను పూర్తిగా పరిశీలించకుండా ప్రతిపాదన సమర్పించడం, రికార్డుల్లోని ముఖ్యమైన వ్యత్యాసాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై సస్పెన్షన్‌తో పాటు ఛార్జ్ మెమో జారీ చేశారు.– మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి.ఈశ్వర్ రెడ్డి అవసరమైన విచారణ నివేదిక సమర్పించకపోవడం, సంబంధిత రెవెన్యూ మరియు ల్యాండ్ సీలింగ్ రికార్డులను సక్రమంగా ధృవీకరించకపోవడం, తదితర అభియోగాలపై సస్పెన్షన్‌తో పాటు ఛార్జ్ మెమో జారీ చేశారు.– గ్రామ రెవెన్యూ అధికారి కె.వెంకటస్వామి అవసరమైన విచారణ/ధృవీకరణ చేయకపోవడం, రికార్డుల్లోని ముఖ్యమైన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై గ్రామ రెవెన్యూ అధికారిని సస్పెన్షన్‌తో పాటు ఛార్జ్ మెమో జారీ చేశారు.– జూనియర్ అసిస్టెంట్ ఎస్.మహమ్మద్ షఫీ ల్యాండ్ సీలింగ్ రికార్డులను సక్రమంగా పరిశీలించకుండా సంబంధిత ఎండార్స్మెంట్ జారీ ప్రక్రియలో వ్యవహరించడం, కీలకమైన రికార్డు నమోదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై సస్పెన్షన్‌తో పాటు ఛార్జ్ మెమో జారీ చేశారు.

### ముగ్గురికి ఛార్జ్ మెమోలు జారీ :

– అనంతపురం ఆర్డీఓ కార్యాలయం డిప్యూటీ తహసిల్దార్ యు.రాజేంద్రప్రసాద్ ఆర్డీఓ కార్యాలయంలోని ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లో ఉన్న జ.జ.చీశీ.2963/75 ుణూ, ూఎ.చీశీ.770-జు2 నమోదు పరిశీలించకపోవడం, సంబంధిత వ్యత్యాసాలను కాంపిటెంట్ అథారిటీ దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై ఛార్జ్ మెమో జారీ చేశారు.– కలెక్టరేట్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ (ల్యాండ్ రిఫార్మ్స్ లో డిప్యుటేషన్) కె.పవన్ కుమార్ సంబంధిత భూ ఫైల్‌ను పరిశీలించే సమయంలో ల్యాండ్ సీలింగ్ రికార్డులను సక్రమంగా పరిశీలించకపోవడం, తదితర అభియోగాలపై ఛార్జ్ మెమో జారీ చేసి శాఖాపరమైన విచారణకు చర్యలు చేపట్టారు.– అనంతపురం ఆర్డీఓ కార్యాలయం అప్పటి డిఏఓ (ఇంచార్జి) ఎస్.బి.కుళ్లాయప్ప ల్యాండ్ సీలింగ్ రిజిస్టర్ లోని కీలక నమోదులను సక్రమంగా పరిశీలించకపోవడం, సంబంధిత రికార్డులతో ప్రతిపాదనను సరిపోల్చి వ్యత్యాసాలను కాంపిటెంట్ అథారిటీ దృష్టికి తీసుకురాకపోవడం, తదితర అభియోగాలపై ఛార్జ్ మెమో జారీ చేశారు.– మొత్తంగా ఈ వ్యవహారంలో 4 మంది ఉద్యోగులను సస్పెండ్ చేసి, మరో 3 మంది ఉద్యోగులకు ఛార్జ్ మెమోలు జారీ చేసి శాఖాపరమైన విచారణకు చర్యలు చేపట్టారు.– ప్రభుత్వ భూములు, ల్యాండ్ సీలింగ్ భూములు మరియు నిషేధిత ఆస్తులకు సంబంధించిన రికార్డుల పరిశీలనలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం లేదా రికార్డుల ధృవీకరణలో లోపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, బాధ్యతలో లోపాలు గుర్తించిన సందర్భాల్లో నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



# కమల్ అమృత్ వాణి-230



మాతృభూమేః పరిత్రాణం పౌరస్య పవిత్రకమ్ ।
స్వకర్తవ్యసమాయుక్తః స రాష్ట్రం వర్ధయేన్నరః ॥తాత్పర్యం.

మాతృభూమిపై ప్రేమ ప్రతి పౌరుడి పవిత్రమైన బాధ్యత.దేశాభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు.ప్రతి పౌరుడు తన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించడమే నిజమైన దేశభక్తి.దేశ సంపదను, సహజ వనరులను కాపాడాలి.

సమాజంలోశాంతి,సద్భావనలనుకాపాడటంకూడా దేశసేవే.

నిజాయితీతోచేసే ప్రతి శ్రమ దేశ ప్రగతికి తోడ్పడుతుంది.

బాధ్యతగల పౌరులే దేశానికి గొప్ప బలం.

పౌర కర్తవ్యపాలనతోనే దేశం సుసంపన్నంగా, సగర్వంగా, ప్రతిష్టాత్మకంగా ఎదుగుతుంది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## అనంతపురం పర్యావరణ సమస్యలపై ఎన్‌డబ్ల్యూసీ ప్రత్యేక దృష్టి..

**-18, 19న పలు కార్యక్రమాలు నిర్వహణ**

**-హాజరుకానున్న ఎన్‌డబ్ల్యూసీ జాతీయ అధ్యక్షులు రాహుల్ ద్వివేది, రాష్ట్ర అధ్యక్షులు అంబటి నవకుమార్**

**-నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ అనంతపురం జిల్లా డైరెక్టర్ డాక్టర్ పోగుల నాగేంద్ర బాబు, జిల్లా చైర్మన్ తోట సూర్య ప్రకాశ్ రెడ్డి వెల్లడి**





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 17 :ప్రకృతి పరిరక్షణ, నీటి భద్రత, పచ్చదనం, కాలుష్య నియంత్రణపై దృష్టి సారిస్తూ నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ (ఎన్‌డబ్ల్యూసీ) ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో అనంతపురం జిల్లాలో ప్రత్యేక పర్యటన నిర్వహించనున్నారు. ఎన్‌డబ్ల్యూసీ జాతీయ అధ్యక్షులు రాహుల్ ద్వివేది, రాష్ట్ర అధ్యక్షులు అంబటి నవకుమార్ పాల్గొననున్నారు.జిల్లాలో పారిశ్రామిక కాలుష్యం, బయోమెడికల్ వ్యర్థాలు, నీటి సంరక్షణ, మైనింగ్--ఇసుక తవ్వకాల ప్రభావాలను పరిశీలించి, సమస్యలపై ఆధారాలు సేకరించి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించనున్నారు. 18న హంపాపురంలోని అదరణ అగ్రి టూరిజం సెంటర్‌లో కార్యక్రమాలు, సాయంత్రం ఎలెగ్జాండర్ లగ్జరీ హోటల్‌లో ఎలైట్ పీపుల్ మీట్ నిర్వహిస్తారు. 19న ఆర్గానిక్ రైతుల సమావేశం, ప్రభుత్వ ఐటీఐలో మొక్కల పెంపకం కార్యక్రమం, ఆర్ట్స్ కాలేజ్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి గ్రీన్ మార్చ్, జిల్లా చైర్మన్లు--ఆఫీస్ బేరర్ల సమావేశాలు జరగనున్నాయి.ఈ కార్యక్రమాలను నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ అనంతపురం జిల్లా డైరెక్టర్ డాక్టర్ పోగుల నాగేంద్ర బాబు, జిల్లా చైర్మన్ తోట సూర్య ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు, రైతులు, యువత, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

## యువతికి మెరుగైన వైద్యం కోసం మాట ఇచ్చిన మూడు రోజుల్లోనే ముఖ్యమంత్రి సహాయనిది అందించిన ఎమ్మెల్యే అమిలినేని

**పార్టీలకు అతీతంగా అందరికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే అమిలినేని**

**వైసీపీ ముఖ్య అనుచరుడి కుమార్తె అనారోగ్యంతో బాధపడుతుంటే నేనున్నా అంటూ సహాయం చేసిన ఎమ్మెల్యే**



కళ్యాణదుర్గం, కదిలించే వార్త, ఆగస్టు 17 :

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ దొడగట్ట గ్రామంలోని వైసీపీ ముఖ్య నాయకుడి కుమార్తె పవిత్ర అనే యువతి గుండె సంబంధ వ్యాధితో బాధపడుతున్న విషయం గ్రామస్థులు, కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పార్టీలకు అతీతంగా అందరికి అండగా నిలబడటమే తన మనస్తత్వం అని నిరూపిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఎల్వోసిని వారి కుటుంబ సభ్యులకు నేడు అమరావతిలోని అసెంబ్లీ వద్ద అందజేయడం జరిగింది..



# కీ.శే. శ్రీమతి పల్లె ఉమా గారి జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు







అనంతపురం రూరల్, విద్య, కదిలించే వార్త, ఆగస్టు 17 :అనంతపురం, రుద్రంపేట: శ్రీ బాలాజీ విద్యా సంస్థల ఫౌండర్, కరెస్పాండెంట్, మాజీ మంత్రి డా. పల్లె రఘునాథ రెడ్డి సతీమణి కీ.శే. శ్రీమతి పల్లె ఉమా గారి జయంతిని పురస్కరించుకుని పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా డా. పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విజయవంతమైన వ్యక్తి వెనుక కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని అన్నారు. శ్రీ బాలాజీ విద్యా సంస్థల అభివృద్ధిలో పల్లె ఉమా గారి సహకారం, ప్రోత్సాహం మరువలేనిదని తెలిపారు. ఆమె అందించిన నైతిక మద్దతు తనకు రాజకీయ, విద్యా రంగాల్లో ప్రజలకు సేవ చేయడానికి ఎంతో బలాన్నిచ్చిందని పేర్కొన్నారు.కీ.శే. శ్రీమతి పల్లె ఉమా స్మారకంగా ఏర్పాటు చేసిన బాలాజీ సేవా సమితి ఆధ్వర్యంలో పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, పీవీకేకే పాలిటెక్నిక్, శ్రీ బాలాజీ వీదీూ, వీజూ, ఫార్మసీ కళాశాలలు, శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో శ్రీ బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా. పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు డా. బండి రమేశ్ బాబు, డా. సుబ్బారావు, డా. మన్మధేశ్వర రెడ్డి, డా. ప్రదీప్, డా. వైభవ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని కీ.శే. శ్రీమతి పల్లె ఉమా గారికి ఘనంగా నివాళులు అర్పించారు.



# రెండేళ్లలో రాప్తాడు కోసం 3వేల కోట్లు

**మంత్రి నారా లోకేష్ కు నియోజకవర్గ ప్రగతి నివేదిక**

**అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంత్రి లోకేష్ ను కలిసిన పరిటాల సునీత**

**నియోజకవర్గం కోసం కమిట్మెంట్ తో పని చేస్తున్నారన్న మంత్రి లోకేష్**


రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, ఆగస్టు 17 :

రెండేళ్ల మన కూటమి ప్రభుత్వ పాలనలో రాప్తాడు నియోజకవర్గంలో 3వేల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వివరించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె మంత్రి లోకేష్ ను ఆయన ఛాంబర్ లో ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఆమె వేయించిన ప్రచార పత్రాన్ని అందజేశారు. అందులో ఉన్న అంశాలను చూసి.. పలు ప్రాజెక్టుల గురించి ప్రత్యేకంగా ఆరా తీశారు. ఇందులో ప్రధానంగా సంక్షేమానికి గాను రూ.1208.65 కోట్లు, అభివృద్ధి కోసం రూ.1700.74 కోట్లు.. మొత్తం రూ.2919.39 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మాత్రమే రూ.433కోట్లు, మహిళల రుణాలుకు రూ.516కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.136కోట్లు తల్లికి వందనంకు రూ.110 కోట్లు అందజేసినట్టు చెప్పారు. జీడిపల్లి రిజర్వాయర్ నుండి పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ నిర్మాణంతో పాటు సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం, నియోజకవర్గంలో ఇతర చెరువుల మరమ్మత్తులు కొరకు 810 కోట్లకు అనుమతులు మంజూరయ్యాయన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్లకు 70కోట్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.11కోట్లు, 220 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్టు వివరించారు. ఒక నియోజకవర్గానికి రెండేళ్లలో 3వేల కోట్లు కేటాయించడం అనేది చిన్న విషయం కాదని.. ఈసందర్భంగా మంత్రి నారా లోకేష్ అన్నారు. నియోజకవర్గం కోసం కమిట్మెంట్ తో పని చేస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత అభివృద్ధి దిశగా వెళ్లాలని మంత్రి లోకేష్ సూచించారు.



# ఈనెల 22న సీఎం చంద్రబాబు జిల్లా పర్యటన..!

**- : బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు, సిద్ధరాంపురం గ్రామాల పరిధిలో పలు చోట్ల స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్..**



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 17 :

– ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు, సిద్ధరాంపురం గ్రామాల పరిధిలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి స్థల పరిశీలన చేశారు. సోమవారం బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడులోని డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ల వద్ద మరియు సిద్దరాంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల, పరిసర ప్రాంతాలను, ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు.– ఈ సందర్భంగా ఆయా గ్రామాల జనాభా, ఇళ్ల వివరాలు, ఆయా పంచాయతీలలో ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్లు, స్వచ్ఛ రథంలు, రోజు చెత్త సేకరణ, కమ్యూనిటీ సోక్ పిట్లు, మ్యాజిక్ డ్రైన్స్, కంపోస్ట్ పిట్లు, కిచెన్ గార్డెన్, స్వచ్ఛంద్ర కింద క్లీనింగ్ యక్టివిటీలు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఆయా ప్రాంతాల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, హెలీప్యాడ్ ఏర్పాటు, సభా కార్యక్రమం కోసం అవసరమైన స్థలం కోసం పలుచోట్ల పర్యటించి పలు వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఆయా భూములకు సంబంధించి జియో కోఆర్డినేట్స్, సరిహద్దులు, ఇతర వివరాలకు సంబంధించి వెంటనే నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. – ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపీడీవో సాల్మన్, అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ సునీత, ఆయా శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వీడాలి...

**ప్రజల అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి...**

**జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్**

**పిజిఆర్ఎస్ కు 526 అర్జీలు**

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 17 : నేటి సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ పి జి ఆర్ ఎస్ సమావేశం భవన్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీ డ్రెస్సెల్ (పి జి ఆర్ ఎస్ )మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై పలు సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తో పాటు డిఆర్ఓ మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుఆనంద్,రామ్మోహన్ మల్లికార్జున రెడ్డి,కిరణ్మయి, జిల్లాపౌరసరఫరాల శాఖ మేనేజర్ రమేష్ రెడ్డి ప్రజల నుండిఅర్జీలనుస్వీకరించారు. మొత్తం అర్జీలు 526 కాగా ఇందులో రెవెన్యూ కు సంబంధించి 262 అలాగే 264 దాకా రెవెన్యూ క్లినిక్ అర్జీలు వచ్చాయి.

ఈసందర్భంగాఅధికారులను ఉద్దేశించిజిల్లాజాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని విడాలని సదరు అర్జీలకు సంబంధించిన ఆడిట్ కు ప్రాధాన్యత గా పూర్తి చేయాలని ఇందులో నాణ్యతతోకూడినచర్యలను చేపట్టి బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా ఆయా సమస్యలనునిర్ణీతసయంలో అర్జీల సమస్యలను బాధ్యత తో పరిష్కరిం చాలని జాయింట్ కలెక్టర్ ఆయా శాఖల అధికారుల నుఆదేశించారు.

వివిధ సమస్యలపై స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలు పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరిం చాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించే అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్మెంట్ ఇచ్చి అర్జీదారుల్లో భరోసా కల్పించాలని తెలిపారు. అర్జీలు పదే పదే రీ ఓపెన్ కి తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతి విజ్ఞప్తిని సకాలంలో పరిష్కరించడం

ద్వారా ప్రజలకు అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. సీ.ఎమ్.ఓ కార్యాలయం మరియు ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చిన అర్జీలను కూడా సత్వరమే పారదర్శకంగా పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సాలు రెడ్డి, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి ,డి ఆర్ డి ఏ పి డి శైలజ, డ్వామా పిడి సలీం భాష, బీసీ సంక్షేమ శాఖ అధికారి కుష్బూ కొఠారి, ఏపీఎంఐపీ పిడి రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో 18.08.2026న అనంతపురంలో ఉద్యోగ మేళా

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 17 :

ఈ ఉద్యోగ మేళాలో సుమారు 12 కంపెనీలు పాల్గొని 300 ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి.

ఉద్యోగ మేళా నిర్వహించు స్థలం: ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్, ఉప్పరపల్లి రోడ్డు, ఆర్.డి.టి. స్టేడియం దగ్గర, అనంతపురము.

సమయం: ఉదయం 10:00 గంటల నుండి

అర్హతలు:

విద్యార్హత: పదో తరగతి (పాస్) నుండి డిగ్రీ / డిప్లొమా / బీటెక్ (పాస్ లేదా ఫెయిల్ అయిన వారు కూడా అర్హులే).

వయస్సు: 19 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వరకు (యువతీ యువకులు).

ఆసక్తి గల అభ్యర్థులు తమ రెజ్యూమే (Resume) / బయోడేటాతో 18.08.2026వ తేదీన ఉదయం 10:00 గంటలకు జాబ్ మేళాకు హాజరుకావలెను.కావున నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

డా॥ వై. వి. మల్లారెడ్డి,
డైరెక్టర్ – ఏ. ఎఫ్. ఎకాలజీ సెంటర్,
అనంతపురము.

# యువత తప్పనిసరిగా మైభారత్ పోర్టల్‌లో రిజిస్టర్ అవ్వాలి.

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్






పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 17:భారత ప్రభుత్వం యువత సాధికారత, నైపుణ్యాభివృద్ధి, దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కోసం అందుబాటులోకి తెచ్చిన 'మై భారత్' పోర్టల్‌లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ సూచించారు.సోమవారం రేవెన్యు భవన్ లో మై భారత్ పోర్టల్ నమోదుపై జిల్లా సలహా మండలి సమావేశాన్ని ఆయన నిర్వహించారు.15 నుండి 29 సంవత్సరాల వయస్సు కలిగిన యువత ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవడానికి అర్హులు.మొబైల్ నంబర్ లేదా ఈ-మెయిల్ ఐడీకి వచ్చే ఌూ ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయవచ్చు.కెపాసిటీ బిల్డింగ్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ శాఖల పథకాలు మరియు శిక్షణా అవకాశాల సమాచారం పోర్టల్‌లో అందుబాటులో ఉంటుంది.వికసిత్ భారత్, సేవా పఖ్వాడా, స్వచ్ఛ భారత్ వంటి జాతీయ ప్రచారాల్లో భాగస్వాములు కావచ్చు.యూత్ పార్లమెంట్, నేషనల్ యూత్ ఫెస్టివల్ వంటి ప్రతిష్టాత్మక పోటీలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది.అర్హులైన యువత ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే పోర్టల్‌లో నమోదై ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా యువజన అధికారి ఐసయ్య మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆర్థిక వృద్ధి, వివిధ రంగాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించిన జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 17:

జిల్లా ఆర్థిక స్థితిగతులు మరియు అభివృద్ధి ప్రణాళికలో భాగంగా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగాలు మరియు సేవా రంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మట్లాడుతు...**

జిల్లా ఆర్థిక విశ్లేషణ మరియు నివేదికల సమీక్ష నిమిత్తం ఈ నెల 19, 20 తేదీలలో విజయవాడ నుంచి ప్రత్యేక ప్రతినిధుల బృందం మన జిల్లా సందర్శనకు రానుంది.వివిధ శాఖల వారీగా జిల్లా తలసరి ఆదాయం, సాధించిన పురోగతిపై సమగ్ర సమాచారాన్ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

పర్యటనలో భాగంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, మీవీజు యజమానులు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు.19, 20 తేదీల్లో జరిగే పర్యటనకు సంబంధించి నిమిషం వారి కార్యక్రమాల పట్టిక సిద్ధం చేయడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సిపిఓ విజయ్ కుమార్,పరిశ్రమ శాఖ అధికారి నాగరాజు,డిఎఒ కృష్ణయ్య,మార్కెటింగ్ ఎడి హాఫిజుల్లా, మైన్స్ శాఖ ఎడి అమీర్ బాషా,జిల్లా వివిధ శాఖల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో సోమవారం జరిగిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు

మదనపల్లె, క్రైమ్, కదిలించే వార్త, ఆగస్టు 17 :

మొత్తం నమోదైన 64 ఫిర్యాదులలో భూ వివాదాలు 18, న్యూసెన్స్ 11, కుటుంబ వివాదాలు 10, ఆర్థిక వివాదాలు 8, మోసం 8, ఇతర ఫిర్యాదులు 4, ఎఫ్.ఐ.ఆర్ 2, తప్పిపోయినవి 2, మరియు సైబర్ 1.ఉన్నాయి.భూకబ్జాలు, వడ్డీ వ్యాపారుల వేధింపులు, సైబర్ నేరాలపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని, సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ ఫిర్యాదులపై విచారణ వేగంగా పూర్తిచేసి, నివేదికలను వెంటనే జిల్లా ప్రధాన కార్యాలయానికి పంపాలని ఎస్పీ ఆదేశించారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి
## జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్






పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,ఆగస్టు,17:

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 224 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,ఎస్‌డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో గంజాయి స్మగ్లర్ సయ్యద్ సుల్తాన్‌పై, జిల్లాలో రెండో వ్యక్తిగా 'పిట్ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్' ప్రయోగించి కడప సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. తెలిపారు.



అన్నమయ్య జిల్లా, మదనపల్లె క్రైమ్, కదిలించే వార్త, ఆగస్టు 17 :

నిందితుడిపై గతంలో 18 క్రిమినల్ కేసులు ఉన్నాయని, అతడి నుంచి మొత్తం 51.915 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారని ఎస్పీ వివరించారు.మాదకద్రవ్యాల విక్రయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారాన్ని కోరారు.ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు సిబ్బందికి నగదు రివార్డులు అందజేశారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ ఎం.వెంకటాద్రి, సీఐలు రాజారెడ్డి, వెంకట రమణ, ఎస్ఐలు, రామకృష్ణారెడ్డి, రహీముల్లా, సిబ్బంది పాల్గొన్నారు.




# జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 'బస్ ఆపరేటర్స్ ఇండియా' కార్యక్రమం


## యూనిటీ--సర్వీస్--ప్రోగ్రెస్' నినాదంతో ముందుకు

తాడిపత్రి, కదిలించే వార్త, ఆగస్టు 17 :

ప్రైవేట్ బస్సు యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు 'బస్ ఆపరేటర్స్ ఇండియా' ఆధ్వర్యంలో ప్రైవేట్ బస్సు ఓనర్స్ కీలక సమావేశం నిర్వహించనున్నారు. మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరగనుంది.హైదరాబాద్‌లోని గచ్చిబౌలి రెజెంటా జెడ్ సన్‌రైజ్ హోటల్‌లో ఆగస్టు 18న ఉదయం 10:30 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రైవేట్ బస్సు రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై యజమానులు, ఆపరేటర్లు ఒకే వేదికపై చర్చించి తమ అభిప్రాయాలు, సూచనలు పంచుకోవడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం. బస్సు యజమానుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం, రంగం అభివృద్ధికి అవసరమైన భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించనున్నారు.»Agenda for Better Futureµ, »Power in Progressµ, »Together We Create Better Impactµ అనే సందేశాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. »Unity -- Service -- Progressµ లక్ష్యంగా బస్సు ఆపరేటర్లు ఐక్యంగా ముందుకు సాగాలనే పిలుపునిస్తున్నారు.వివిధ ప్రాంతాలకు చెందిన ప్రైవేట్ బస్సు యజమానులు, ఆపరేటర్లు ఈ సమావేశానికి హాజరై తమ సమస్యలు, అభిప్రాయాలను పంచుకోవాలని నిర్వాహకులు కోరారు. ప్రైవేట్ బస్సు రంగానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చ జరగనున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.




# మీకు 30 ఏళ్లు దాటాయా..? అయితే, ఈ 3 పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోండి..



ప్రస్తుత కాలంలో చిన్న వయసులోనే గుండెపోటు, మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అయితే.. మధుమేహం, గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే 30 ఏళ్ల వయసులో ఈ పరీక్షలు చేయించుకోవాలని సిఫారసు చేస్తున్నారు..ఈ రోజుల్లో, చిన్న వయసులోనే ఎన్నో అనారోగ్య సమస్యల ప్రమాదం పెరుగుతోంది. 30 ఏళ్ల వయసు వచ్చేసరికి మధుమేహం, గుండె జబ్బుల బాధితులుగా మారుతున్నారు. బిజీ జీవనశైలి, కెరీర్, వ్యక్తిగత జీవితం, పని ఒత్తిడి.. ఇలా అనేక విషయాలు చాలా మంది తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడానికి కారణమవుతాయి. ఇలాంటి సందర్భాలలో చాలా మంది తమ ఆహారం %-% జీవనశైలిని నిర్లక్ష్యం చేస్తారు.. ఇది చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇలాంటి తరుణంలో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం చాలా అవసరం.. అంతేకాకుండా.. 30 ఏళ్ల తర్వాత ఈ మూడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.. ఇది తీవ్రమైన అనారోగ్యం నుంచి మిమ్మల్ని రక్షించగలదని పేర్కొంటున్నారు.ఎముక సాంద్రత పరీక్ష:30 ఏళ్ల తర్వాత ఎముక సాంద్రత (%దీశీఅవ ణవఅంఛ్ఎ ువర్‌ఱఅస్త్ర%) పరీక్ష చేయించుకోవాలి. పురుషుడైనా, స్త్రీ అయినా, 40 ఏళ్ల తర్వాత ఎముకలు వేగంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. మీరు 30 ఏళ్ల వయసులో పరీక్ష చేయించుకుంటే, మీకు తక్కువ ఎముక సాంద్రత ఉందో లేదో మీకు తెలుస్తుంది. ఇది మీ ఎముకలు బలహీనపడకుండా నిరోధించడంలో మీకు సహాయపడుతుంది. 30 ఏళ్ల తర్వాత ఎముక సాంద్రత పరీక్ష చేయించుకోవడం చాలా అవసరం..రక్తంలో చక్కెర పరీక్షలు:ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా భారతదేశంలో డయాబెటిస్ తీవ్రమైన సమస్యగా మారింది. యువకులు కూడా డయాబెటిస్ బాధితులుగా మారుతున్నారు. ప్రారంభంలో, ప్రజలు డయాబెటిస్‌ను గుర్తించకపోవచ్చు. డయాబెటిస్ అనేది ఎప్పటికీ తగ్గని వ్యాధి.. దీనిని నియంత్రించడం మాత్రమే సాధ్యమవుతుంది. 30 సంవత్సరాల వయస్సు తర్వాత, డయాబెటిస్ వంటి తీవ్రమైన అనారోగ్యాలను నివారించడానికి రక్తంలో చక్కెర పరీక్ష చేయించుకోవడం చాలా అవసరం.. లిపిడ్ ప్రొఫైల్ పరీక్ష:30 సంవత్సరాల వయస్సు తర్వాత లిపిడ్ ప్రొఫైల్ పరీక్ష చేయించుకోవాలి. ఈ పరీక్ష రక్త కొలెస్ట్రాల్ %-% ట్రైగ్లిజరైడ్లను గుర్తించడంలో సహాయపడుతుంది. అధిక ట్రైగ్లిజరైడ్లు గుండె జబ్బుల హెచ్చరిక సంకేతం కావచ్చు. లిపిడ్ ప్రొఫైల్ పరీక్ష గుండె జబ్బులను నివారించడంలో సహాయపడుతుంది.మీకు 30 ఏళ్లు దాటాయా..? అయితే, ఈ 3 పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోండి..ప్రస్తుత కాలంలో చిన్న వయసులోనే గుండెపోటు, మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు..



# పండగ షాపింగ్‌కు కోత!



రోజురోజుకూ పెరుగుతున్న ధరలు ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. దీంతో జనం ఖర్చులు తగ్గించుకునే ఆలోచనలో ఉన్నారు. తాజాగా జరిగిన ఓ సర్వేలో ఈ విషయమే వెల్లడైంది. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో కొద్దిశాతం మంది మాత్రమే ఈ దసరా, దీపావళి సీజన్‌లో గతేడాదితో పోలిస్తే షాపింగ్ బడ్జెట్ పెంచే అవకాశం ఉందని 'యుగవ్ ఇండియా' సర్వే తెలిపింది. సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు 31 శాతం మంది మాత్రమే 2022తో పోలిస్తే ఈ సీజన్‌లో ఎక్కువ మొత్తం ఖర్చు చేయనున్నట్టు చెప్పారు. అయితే, పోయిన సంవత్సరం ఈ సంఖ్య 36 శాతం. ఇక రెండు వంతుల మంది మాత్రం.. గత ఏడాదితో పోలిస్తే తమ ఇంటి ఖర్చులు బాగా పెరిగినట్టు వాపోయారు. కాగా, ఈ సర్వే కోసం ఆన్‌లైన్ ద్వారా 2,000 మంది నుంచి వివరాలను



# జై..జపాండి

ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు

# డ్రోన్.. నీళ్ల అడుగున!

పక్షిలా గాలిలో విహరిస్తూ ఫొటోలూ, వీడియోలూ తీసే డ్రోన్‌లనే మనం చూశాం. కానీ నీటిలో చేపలా ఈదుతూ అక్కడి అందాలను బంధించే డ్రోన్‌లూ ఇప్పుడు వస్తున్నాయి. 'ఓషన్‌ఐ' పేరుతో యు కేన్ రోబోటిక్స్ సంస్థ రూపొందించిన డ్రోన్ అలాంటిదే. మహా సముద్రపు నీటి ఒత్తిడిని సైతం తట్టుకునే దీనికి 4కె రిజల్యూషన్ కెమెరాతో పాటు, హై, లో బీమ్‌ల ఎల్‌యీడీ లైట్లు ఉంటాయి. దీనివల్ల సముద్రపులో లోతుల్లో మసకగా ఉండే చోట్లా వీడియోలు, ఫొటోలు తీయగలదు. 100 మీటర్ల లోతు వరకూ వెళ్లి, డైవర్లు కూడా చేరుకోలేని ప్రాంతాలను చూపించగలదు. 360 డిగ్రీల కోణంలో ఎటు కావాలంటే అటు తిరుగుతుంది. జాయ్ స్టిక్‌లాంటి రిమోట్ సాయంతో నియంత్రించవచ్చు. ఆ దృశ్యాలన్నీ ఫోన్ ద్వారా చూడొచ్చు. ఒకసారి చార్జింగ్ పెడితే అరగంట పాటు పనిచేస్తుంది. ఇందులో 64 జీబీ మెమరీ ఉంటుంది. దీనికి ఉండే చిన్ని చేతుల్లాంటి అమరిక సాయంతో చిన్నా చితకా వస్తువులను, లేదా అక్కడి నీళ్లను పైకి తీసుకురాగలిగే అవకాశం ఉంది. ధర రూ.4.6 లక్షలు. %ఎశీబఝఅతీశీఎశ్రీఱఎం.ఎశీఎ% ద్వారా




సాధారణంగా నిమ్మకాయలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. ఒంట్లో వేడిని తగ్గించడానికి, డీహైడ్రేషన్‌కు గురైన బాడీని వెంటనే హైడ్రేట్ చేయడానికి నిమ్మరసాన్ని వినియోగిస్తుంటారు. పరగడుపునే నిమ్మరసంతో షర్బత్ చేసుకుని తాగితే కడుపులోని మలినాలు సులువుగా బయటికి పోతాయంటున్నారు. అదేవిధంగా కొన్ని రకాల ఆహార పదార్థాలకు కూడా నిమ్మ పులుపు తోడైతే ఆ ఆహారానికి కమ్మదనం వస్తుంది. కానీ, ఈ నిమ్మరసం కొన్ని రకాల ఆహార పదార్థాలతో కలిస్తే విషపూరితం

# బిర్యానీలో నిమ్మరసం పిండుకుంటున్నారా..



అయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణుల చెబుతున్నారు. మరి నిమ్మరసంతో కలపకూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. పాల ఉత్పత్తులతో నిమ్మరసాన్ని కలపగూడదు. ఏ రకమైన పాల ఉత్పత్తులతో కూడా నిమ్మకాయను కలిపి తీసుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందంటున్నారు. పాలు, నిమ్మరసం ఒకేసారి తాగడం ఆరోగ్యానికి హానికరమని, దాంతో గుండెల్లో మంటగా అనిపించడం, వాంతులు అవడం లాంటి సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా మసాలా వంటకాల్లో కూడా నిమ్మరసాన్ని ఉపయోగించడం మానుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. బిర్యానీలు, ఇతర మసాలా ఆహారాల్లో ఘాటును భరించడం కోసం, పుల్లని రుచి కోసం చాలా మంది నిమ్మరసాన్ని పిండుకుంటారు. కానీ దానివల్ల ఎసిడిటీ బారినపడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఎందుకంటే నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉండటమేగాక ఆ నిమ్మకాయ పిండుకోవడంవల్ల మసాలా ఘాటు తగ్గుతుంది. దాంతో అతిగా మసాలాను తీసుకుంటాం. ఇది ఎసిడిటీకి కారణమవుతుంది. రెడ్ వైన్ తీసుకునేటప్పుడు కూడా నిమ్మకాయను ఏ రూపంలోనూ తీసుకోవద్దని నిపుణులు చెబుతున్నారు. నిమ్మ రసం వైన్ రుచిని, వాసనను చెడగొట్టడమేగాక ఆరోగ్యానికి హాని చేస్తుందంటున్నారు. పెరుగు, చల్ల లాంటి పాల ఉత్పత్తులతో కూడా నిమ్మరసం తీసుకోవడం మంచిది కాదంటున్నారు. ఆయుర్వేదం ప్రకారం పాల ఉత్పత్తులతో నిమ్మరసం జోడించడం ఆరోగ్యానికి

# దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం!



ఇది మన దేశంలోనే అత్యంత పురాతన దేవాలయం. జార?ండ్‌లోని రామ్‌గఢ్ గ్రామంలో సోన్ నదీ తీరానికి చేరువలో పౌంరా పహాడ్ కొండ మీద కొలువై ఉన్న ఈ దేవాలయం క్రీస్తుశకం 108 సంవత్సరం నాటిది. ఇది శాక్తేయ ఆలయం. ఇందులో కొలువై ఉన్న దుర్గాదేవిని ముండేశ్వరీదేవిగా పిలుస్తారు. అందువల్ల ఈ ఆలయం ముండేశ్వరీ ఆలయంగా ప్రసిద్ధి పొందింది. ఇదే ఆలయంలో శివుడు మండలేశ్వరుడిగా కొలువై పూజలందుకుంటున్నాడు. అసలు ఇక్కడి ముండేశ్వరి మొదటి పేరు మండలేశ్వరి అని, ముండుడు అనే రాక్షసుణ్ణి సంహరించడం వల్ల ముండేశ్వరి అనే పేరువచ్చిందని చెబుతారు. ఈ పురాతన ఆలయాన్ని 1915 సంవత్సరం నుంచి భారత పురాతత్త్వ శాఖ పరిరక్షిస్తూ వస్తోంది. ఈ ఆలయంలో ఏటా మహాశివరాత్రి, వసంత నవరాత్రులు, శరన్నవరాత్రులు జరుగుతాయి.



# ఇంట్లోనే పిజ్జా చేసుకునేలా సరికొత్త మేకర్!

ఈ రోజుల్లో ఇంట్లోనే పిజ్జా మేకర్ ఉండాలని కోరుకుంటున్నారు పిజ్జా లవర్స్. ఈ ప్రొఫెషనల్ ఓవెన్ వంటగదిలో ఉంటే.. ఇష్టమైన పిజ్జాలను నచ్చిన విధంగా తయారు చేసుకోవచ్చు. మెషిన్ దిగువన ఉండే డ్యూయల్ హీటింగ్ ఎలిమెంట్స్ పైనున్న సిరామిక్ పిజ్జా ట్రేని వేడి చేస్తాయి. ఈ బేకింగ్ స్టోన్ పిజ్జాని వేగంగా గ్రిల్ చేస్తుంది. లో, హై, మీడియం అనే ఆప్షన్స్‌తో రూపొందిన ఈ మేకర్.. ఉపయోగించడం చాలా సులభం. పై మూడు ఆప్షన్స్‌తో టెంపరేచర్‌ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. దీనిలో సుమారుగా 11 అంగుళాల పిజ్జాను తయారు చేసుకోవచ్చు. ఇదే మోడల్‌లో కలర్స్, ఆప్షన్స్ వేరువేరుగా ఉండే డివైస్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710